సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com /leaderramanamurthy/
శుక్రవారం • 2 మార్చి 2018 । సంపుటి : 20 సంచిక : 214 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



మూత మార్పిడికి పాపులర్ సీఐ



నెల నెలా భారీ వసూళ్లు

విశాఖ జిల్లాలో కల్తీ మద్యం ఏరులై పారుతోంది. ఎంఆర్‌పి స్థానంలో సీసాల్లో కల్తీ మద్యం పోసి మూతలు మార్చి బహిరంగంగా విక్రయాలు సాగిస్తున్నా జిల్లాకు చెందిన ఎక్సైజు ఉన్నతాధికారులు కళ్ళకు గంతలు కట్టుకొని కూర్చున్నారు. నిన్న గాక మొన్న యలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మూతల కేసులో సస్పెండయిన విషయం తెలిసిందే. ఆధ్యాత్మిక రంగంలో మత మార్పిడి ఎలా జరుగుతుందో మధ్యాత్మిక రంగంలో మూతల మార్పిడి అంతే జోరుగా సాగుతోంది. అయితే మత మార్పిడి చేసుకున్న వారు ఏదో ఒక దేవుడ్ని పూజించుకొని బతికేస్తారు. కానీ మూత మార్పిడి మందు తాగిన వారు మాత్రం సరాసరి దేవుడి సన్నిధిలోకే వెళ్ళిపోతారు. ఈ మూతల మార్పిడి ద్వారా నిరంతరం మామూళ్ళ పొందవచ్చునే ఆలోచన చేసింది నగరానికి చెందిన 'పాపు'లర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కావడం విశేషం. ఈసీఐ గతంలో స్క్వాడ్‌లో పనిచేశారు. ఆ సమయంలోనే వైన్‌షాపు యజమానులు కొంతమంది మూత మార్పిడి చేసి చౌకబారు మధ్యాన్ని అమ్మేస్తున్నట్టు స్వయంగా తెలుసుకున్నారు.



న్యూస్‌లీడర్ @ విశాఖపట్నం

అప్పుడు వాళ్ళను పట్టుకొని కేసుపెట్టకుండా విడిచిపెట్టేశారు. ఇది బంగారు కోడిపెట్ట అనుకూంటూ ప్రతినెలా మామూళ్ళు కాజేసేవాడు. ఈసీఐ తిరిగి విశాఖ నగరానికి వచ్చేసినప్పటికీ రూరల్ సిఐలను శాసిస్తూ ఇప్పటికీ నెల మామూళ్ళు తీసుకుంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మూతమార్పిడి ఎలా జరుగుతుంది? మూతలు ఎక్కడి నుంచి వస్తాయి? అసలు మూతలు మార్చి బ్రాండెడ్ సీసాల్లో చౌక మద్యం ఎలా నింపి వైన్‌షాపుల్లో అమ్ముతారు అన్న విషయాల్లో తలపండిన ఈ 'పాపు'లర్ సిఐ ఇప్పటికీ శాసిస్తూనే వున్నారు. అందుకే జిల్లాలో సీఐలు మూతల విషయంలో 'పాపు'లర్ సిఐని గురువుగా భావిస్తారు. ప్రతినెలా క్రమం తప్పకుండా

మిగతా 2లో ▶

ప్రత్యేక హోదా..



సాధించే వరకు పోరాటం

- ప్రత్యేక హోదాతోనే రాష్ట్ర అభివృద్ధి
- 6న రాజీనామాలు చేస్తున్నాం
- రాష్ట్రాన్ని టీడీపీ, బీజేపీలు నయవంచన చేశాయి
- కలిసికట్టుగా రాష్ట్ర ప్రయోజనాలు రాబోట్టుకోవాలి
- వైసీపీ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

డాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్:

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించేవరకు పోరాటం ఆగదని రాజ్యసభ సభ్యుడు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. నగర వైసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా, విభజన చట్టంలో అంశాలు, రైల్వేజోన్‌పై గరువారం జీవిఎంసీ గాంధీ విగ్రహం దరి మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన విజయసాయిరెడ్డి మాట్లాడుతూ విభజన సమయంలో ఎదైతే పార్లమెంట్‌లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నష్టపోయిన ఆంధ్రాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రకటన చేశారో నేడు అధికారంలోకి వచ్చిన బీజేపీ పార్టీ ఇవ్వవలిసిన భాధ్యత వుందన్నారు. కాగా ఎన్నికల ముందు రాష్ట్రంలో వున్న టీడీపీతో కలిసి 10 కాదు 15 సంవత్సరాలు కావాలని ప్రజలను మబ్బిపెట్టి అందలం ఎక్కారన్నారు. అధికారం చేపట్టాక ఇప్పుడు మాట మార్చి ప్రత్యేక ప్యాకేజ్ అంటున్నారని, అది కూడా చివరి బడ్జెట్‌లో కూడా ఏపీకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రశ్నించకుండా తొత్తుగా వున్న చంద్రబాబు పూటకో మాట మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను వ్యక్తిగత రాజకీయాలకు తాకట్టుపెట్టాడని మండిపడ్డారు. ప్రత్యేక హోదా, రైల్వేజోన్, విభజన చట్టంలో అంశాలపై వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోపు

మిగతా 3లో ▶

హత్యా.. ఆత్మహత్యా..?

సింహాచలం, న్యూస్‌లీడర్:

అనుమానస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం వెలుగుచూసింది. ఇది హత్యా.. ఆత్మహత్యా.. అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. విశాఖపట్నం పెందుర్తి మండలం చిన్నము సిడివాడ సిద్దార్థ నగర్‌లో బలిరెడ్డి తరుణ్ కుమార్ (24) సింహాచలం గోశాల వద్ద నివాసముంటున్నాడు. ఈయన రెండు సంవత్సరాలు దుబాయిలో ఉండి గతనెల నగరానికి వచ్చాడు. ఈయనకి దొడ్డి కుమారి అనే మహిళతో పరిచయం అయింది. వీళ్ళది ప్రేమగా మారి

మిగతా 2లో ▶



రోటామాక్ బాటలో శ్రీ లక్ష్మీ కొటిన్స్

రూ. 4 వేల కోట్ల కుంభకోణం



లక్నో: బ్యాంకింగ్ రంగంలోనే పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) రూ.11,300కోట్ల కుంభకోణం సంచలనం సృష్టిస్తోంది. ఇది జరిగిన రోజుల వ్యవధిలోనే రోటామాక్ పెన్నుల కంపెనీ అధినేత విక్రమ్ కొఠారి రూ.3,695కోట్ల మేర రుణాలను ఎగవేసిన కేసు బయటపడింది. ఇప్పుడు ఇదే విధంగా మరో వస్త్రాల కంపెనీ శ్రీ లక్ష్మీ కొట్సిన్ లిమిటెడ్ దాదాపు 16 బ్యాంకులకు రూ.3,972కోట్ల మేర రుణాలు ఎగవేసింది. బ్యాంకులను వేల కోట్ల రూపాయల మేర మోసం చేస్తున్న కేటుగాళ్ల జాబితా పెరుగుతోంది. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, రోటోమాక్ అధినేత విక్రమ్ కొఠారీ, ఆర్‌పీ ఇన్ఫోసిస్టం శిబాజీ పంజా, ఇపుడిక వస్త్రాల తయారీ కంపెనీ శ్రీ లక్ష్మీ కొటిన్స్ లిమిటెడ్(ఎస్‌ఎల్:సీఎల్) అగర్వాల్ ఈ వరుసలో నిలిచాడు. పీఎన్‌బీ, కెనరా బ్యాంకుల మాదిరిగాగానే కాన్పూర్ నగరానికి చెందిన ఈ కంపెనీ బ్యాంకులకు సుమారు రూ.4వేలకోట్ల టోకరా వేసింది. శ్రీలక్ష్మీ కొటిన్స్ గ్రూప్ చైర్మన్, ఎండీ ఎంపీ

మిగతా 3లో ▶

అంతర్జాలం! మాయాజాలం!!

చక్రం తిప్పుతున్న సర్వేయర్లు

- తప్పుడు పత్రాలతో ప్లాన్లు
- టీపీఎస్‌లు మద్దతు
- చేజారుతున్న ఆదాయం

గాజువాక, న్యూస్‌లీడర్:

ప్రభుత్వం అంతర్జాలం ద్వారా భవన నిర్మాణ అనుమతులిచ్చే ప్రక్రియ అంతా మాయాజాలంగా మారిపోయింది. తప్పుడు పత్రాలు, తప్పుదారి పట్టించే విధానం, ఫీజు ఎగవేతకు అంతర్జాలం జీవీఎంసీలో వేదికగా మారిపోయింది.


తప్పుడు ఎల్‌ఆర్‌ఎస్‌తో నిర్మించిన భవనం


తిరస్కరించిన ప్లాన్‌తో వ్యవసాయభూమిలో నిర్మించిన వాణిజ్య భవనం.

పర్యవేక్షణ కొరవడంతో లక్షలాది రూపాయలు అదాయానికి గండి పడ్తుంది. కోల్పోయిన ఆదాయం అవినీతి పరుల జేబుల్లోకి చేరిపోతుంది. జీవీఎంసీ పరిధిలోని ఒక్క జోన్-5లోనే 50 మంది ఎల్‌టీపీలు తప్పుడు సమాచారం, తప్పుడు పత్రాలు సమర్పించినందుకు ప్లానులు తిరస్కరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 20 నాటికి అధికారిక వెబ్‌సైట్ డీపీఎంఎస్‌లో పొందిపర్చిన వివరాల ప్రకారం 50మంది లైసెన్స్‌డ్

మిగతా 3లో ▶

అప్పన్నకే శఠగోపం

స్వైపింగ్ మిషిన్‌లో గోల్‌మాల్ ?

- సుమారు 800 టిక్కెట్లు లేపేసినట్టు అనుమానం
- రూ.8 లక్షలు నొక్కేసిన ఇంటి దొంగలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పవిత్ర దేవాలయమైన శ్రీ వరహా లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ఇంటి దొంగల వ్యవహారం మరో సారి బయటపడింది. తిన్నంటివాసాలు లెక్కపెడుతున్న పలువురు సిబ్బంది చేతివాటం కారణంగా దేవస్థానానికి చెందాల్సిన

మిగతా 2లో ▶

జగమేమాయ!



కంగారు పడకండి నేనే ఓ బకెట్ నీళ్లు పోస్తే మీ డౌట్ క్లియర్ అవుతుంది..!

వేదఘోష

గోవిందా... గోవిందా...

విజయనగరం :

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో విజయ నగరంలో ఏర్పాటు చేసిన వేదపాఠశాల బాలారిష్టాలతో కొట్టుమిట్టాడుతోంది. అన్నీ వున్నా అల్లునినోట్లో శని చందంగా ఈ వేదపాఠశాల పరిస్థితి తయారైంది. స్థలం కేటాయించారు. నిధులు వెచ్చించారు. విశేషం ఏమిటంటే భవనం కూడా సిద్ధమైంది. కానీ ఇంకా ప్రారంభానికి నోచు కోలేదు. విచిత్రం ఏమిటంటే భవన నిర్మాణానికి అనుమతి లేదు. సాక్షత్తు కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షిగా ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణాన్ని చేపట్టారు. దీంతో ఎప్పుడు ఏంజరుగుతుందోనని ఆ పాఠశాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు.



గోవిందా.. గోవిందా..!

నిజమే. విజయనగరంలో ఏర్పాటు చేసిన టిటిడి వేదపాఠశాల పరిస్థితి ప్రస్తుతం అలాగే వుంది. ఈ వేదపాఠశాలకు ఘనచరిత్రే ఉంది. విజయనగరంలో వేదపాఠశాలను ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి

మిగతా 3లో ▶

స్విమ్మర్ ప్రశాంత్ కర్మాకర్‌పై మూడేళ్ల నిషేధం



ఢిల్లీ: పారా స్విమ్మర్ ప్రశాంత్ కర్మాకర్‌పై భారత ఒలింపిక్ కమిటీ వేటు వేసింది. దీంతో అతడు మూడేళ్లపాటు ఏ టోర్నీల్లో పాల్గొనేందుకు వీలు లేదు. అర్జెంటీనాలో జరిగిన ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన ఏకైక భారతీయ ఆటగాడు ప్రశాంత్. దేశానికి ఎన్నో పతకాలు తీసుకొచ్చన ప్రశాంత్ 2016లో రియో పారాఒలింపిక్స్‌కు

మిగతా 3లో ▶

సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | శుక్రవారం 2-3-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

అప్పన్నకే శఠగోపం

(మొదటి పేజీ తరువాయి)

లక్షలాది రూపాయలు పక్కదోవపట్టాయి. భక్తులు నుంచి వచ్చిన దేవుడు సొమ్మును ఏంచక్కా నొక్కేసి ఏపాపం తెలియనట్టుగా కపటనాటకం నటిస్తున్న సిబ్బంది బాగోతం గురువారం వెలుగుచూసింది. ఇందుకు సంబంధించి అందిన సమాచారం మేరకు అప్పన్న దేవాలయంలో స్వైపింగ్ మెషిన్‌లో గోల్‌మాల్ జరిగినట్టు తెలుస్తోంది. ఈనేపథ్యంలో సుమారు 800 టిక్కెట్లను లేపేసినట్లు సమాచారం. ఆలయానికి చెందాల్సిన 8 లక్షల రూపాయలను సిబ్బంది నొక్కేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భక్తుల టికెట్ల సొమ్మును నొక్కేసినట్లు దేవాలయం అంతా గుప్పుమంటోంది. సుమారు 6 నెలల క్రితం ఇక్కడి దేవాలయంలో భక్తుల దర్శనం, కప్పస్తంభం, ఇలా అనేక కౌంటర్‌లలో భక్తులనుండి, స్వైపింగ్ మెషీన్ ల ద్వారా వసూలు చేసిన సొమ్మును కొంతమంది నొక్కేసినట్లు సిబ్బంది చేర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ అవినీతిపై ఈ ఓ రామచంద్ర మోహన్ కూడా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఆలయ ఈవో కె. రామచంద్రమూర్తి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలియవచ్చింది. అయితే ఈ గోల్‌మాల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం వున్న దేవస్థానంకు చెందిన పలువురు అధికారులు, సిబ్బందిని మాత్రం కాపాడేందుకు పలు ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై దేవాదాయశాఖ ఉన్నతాధికారులు దృష్టిసారించి సమగ్ర విచారణ జరిపించాలని, ఇందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని భక్తులు కోరుతున్నారు. ఇదిలావుండగా ఇటీవల కాలంలో సింహాచలం దేవస్థానం అభివృద్ధి చెందడంతో పాటు, భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అయితే దీన్ని ఆశరాగా తీసుకొని సందట్లో సడేమియా అన్నట్టుగా దేవస్థానంలోని పలువురు అక్రమార్కులు తమ వక్రబుద్ధిని చాటిచెప్పకుంటున్నారు. ఫలితంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన అప్పన్న ఆలయంలో తిన్నంటి వాసాలు లెక్కపెట్టే పలువురు ఉద్యోగులు మూలంగా దేవాదాయశాఖకే అప్రతిష్టపాలు చేస్తోంది. ఇలాంటి వారిని ఏరిపారేయకపోతే భవిష్యత్తులో మరిన్ని అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతుందని, అందువలన ఉన్నతాధికారులు కఠినచర్యలకు ఉపక్రమించాలని భక్తులు కోరుతున్నారు.

మూత మార్పిడికి పాపులర్ సీఐ

(మొదటి పేజీ తరువాయి)

లక్షలాది రూపాయల వాటాను 'పాపు'లర్ సీఐకి లంచంగా కాదు లాంఛనంగా పంపించేస్తున్నారు. ఎంఆర్‌పికే మద్యం అమ్మాలని ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా మద్యం వ్యాపారులు ఎందుకు కిమ్మన కుండా వ్యాపారం చేసుకుంటు న్నారా? అని అందరికీ అనుమానం వస్తోంది. కానీ ఇందులో వున్న మతలబు ఎవరికీ అర్థం కావడం లేదు. సాధారణంగా ఎంఆర్‌పికే మద్యం అమ్మితే 10శాతం కమిషన్ మాత్రమే వస్తుంది. రోజుకు లక్ష రూపాయల సరుకు అమ్మితే సరాసరి రోజుకు ఆరువేల రూపాయల చొప్పున నెలకు ఒక లక్ష 80వేల రూపాయల ఆదాయం వస్తుంది. లైసెన్సు ఫీజు లక్షా 25వేల రూపాయలను తీసేస్తే మిగిలేది 55 వేల రూపాయలు. ఇందులో నుంచే వడ్డీలు, జీతాలు, మామూళ్ళు చెల్లించుకుంటే రూపాయి లాభం లేకపోగా నష్టాలు చవి చూడాల్సి వస్తోంది. అందువల్లే ఎంఆర్‌పీ కన్నా ఐదు రూపాయలు ఎక్కువకు అమ్మినా అధికారులు చూసీ చూడనట్టు ఊరుకునేవారు. గతంలో అయితే మద్యం వ్యాపారికి 20 నుంచి 27 శాతం వరకూ మార్జిన్ వుండేది. అప్పుడు కల్తీ లేదు. ఎంఆర్‌పీ కన్నా ఎక్కువ ధరకు అమ్మేవారు కాదు. కానీ ప్రభుత్వ పాలసీ వల్ల అడ్డదార్లు తొక్కుతూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఇప్పటికే ఈ చీఫ్ లిక్కర్ తాగి ఎంతమంది లివర్ పోగొట్టుకున్నారో ఈ ప్రాంతంలో సర్వేచేస్తే గాని బయట పడదు.

ఒక్క యలమంచిలి సర్కిల్‌లో దాదాపు పదిహేను షాపుల్లో మూతల మార్పిడి జరుగుతోందన్నది జగమెరిగిన సత్యం. ఒక్కో మూతమార్పిడి షాపు నుంచి పాతికవేల రూపాయలు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయరామిరెడ్డికి చెల్లిస్తూ వచ్చారు. అంటే నెలకు నాలుగులక్షల రూపాయల అదనపు ఆదాయాన్ని పొందుతున్నా జిల్లాలోని ఉన్నతాధికారులు ధృతరాష్ట్రడి పాత్ర పోషిస్తూ వస్తున్నారు. మామూలుగా ఆఫీసర్స్ ఛాయిస్ (ఓ.సీ) డైరెక్టర్ స్పెషల్ (డీఎస్‌పీ), ఇంపీరియల్ బ్లూ (ఐ.బి) మందుసీసాల్లో భారీ కల్తీ జరుగుతోంది. ఈ కల్తీ వల్ల ఒక్కోసీసా నుంచి 50 నుంచి 60 రూపాయల వరకూ మద్యం యజమానికి లాభం చేకూరుతోంది. అంటే ఒక్కో మద్యం దుకాణానికి నెలకు సుమారు 15 లక్షల రూపాయల వరకూ లాభం వస్తోంది. ప్రభుత్వానికి లైసెన్సు ఫీజు కింద నెలకు వచ్చేది కేవలం లక్ష పాతిక వేల రూపాయలే. కానీ ఒక్క సర్కిల్ ఇన్సెపెక్టర్‌కే దాదాపు నాలుగు లక్షల రూపాయల ఆదాయం వస్తోంది. అంతే కాదు మద్యం దుకాణాదారుడికి నెలకు పదిహేను లక్షల రూపాయల వరకూ ఆదాయం వస్తోంది. దీంతో మూతమార్పిడి గురించి ప్రశ్నించే వాళ్ళందర్నీ కొని పారేస్తున్నారు. ఎమ్మార్పీని అమలు చేస్తూ నకిలీ సీసాల్లో చీప్ లిక్కర్‌ని నింపేసి కోట్లాది రూపాయలు వెనుకేసుకుంటున్న ఇటు ఎక్సైజ్ ఉన్నతాధికారులకు గాని, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకుగాని పట్టడం లేదు. 'గుడ్డి'గా ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్ముతున్నారని సంబరపడి .... ఇచ్చేసుకుంటున్నారు తప్ప మందులో జరిగే మతలబును బయటపెట్టి చర్యలు తీసుకోవడం లేదు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎంతో మంది పేద ప్రజలు ప్రాణాలు పోగొట్టుకునే విషమ పరిస్థితికి దారి తీస్తుంది. దీంట్లో పాతిక వేల రూపాయలు సీఐకి పడేస్తే పోయేదేముంది? అని యజమానులు కుక్క బిస్కెట్లు విసిరినట్టు పడేస్తున్నారు. దీనివల్ల ఎంతమంది ప్రాణాలకు హాని జరుగుతుందన్న విషయం ఆలోచించడం లేదు.

హత్యా.. ఆత్మహత్యా..?

(మొదటి పేజీ తరువాయి)

కలిసిమెలిసి ఉండే వారు. దొడ్డి కుమారికి మరో వ్యక్తి ఐన షణ్ముఖరావు అనే వ్యక్తి కూడా పరిచయస్తుడు. అయితే గత రాత్రి తరుణ్, కుమారి అనే మహిళ ఇంటి కిటికీకి చీర తో ఉరివేసుకొని మరణించినట్లు కనిపించాడు. ఈ ఘటనపై పలు అనుమానలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. మహిళను అదుపులో తీసుకున్నారు. సీఐ సూర్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాపీ కొడితే జైలుకే

ప్రత్యేక ప్రతినిధి

పరిక్షల్లో చూచిరాతను అరికట్టేందుకు తెలంగాణా ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోంది. తమ స్కూల్ ర్యాంకులను పెంచుకునేందుకు కొన్ని పాఠశాలలు సైతం మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తూ ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం కాపీ చేస్తూ ఎవరైనా విద్యార్థులు పట్టుబడితే వారికి జైలు శిక్ష విధిస్తారు. శిక్ష కూడా ఏకంగా మూడు నుంచి ఏడు సంవత్సరాల వరకు ఉండవచ్చు. దీనితో పాటు రూ. 5 వేల నుంచి రూ లక్ష వరకు ఫైన్ వేసే అవకాశం కూడా ఉందని పాఠశాల విద్యాధికారి జి. కిషన్ చెబుతున్నారు. అయితే ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే విద్యార్థులపై విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహించే పాఠశాలల విషయంలో మాత్రం కఠినంగా వ్యవహరిస్తామని, స్కూల్ గుర్తింపును రద్దు చేసే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం | శుక్రవారం 2-3-2018

4న పాయకరావుపేటలో ఉద్యోగ మేళా

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 4న పాయకరావుపేటలోని స్పేసస్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ పి.బి.సాయిశ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.పది, ఇంటర్, డిగ్రీ, డిప్లమో ఇంజినీరింగ్, పార్మాసీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీయువకులు ఈ మేళాలో పాల్గొన వచ్చని ఆయన తెలిపారు. మేళాకు హాజరైయ్యే అభ్యర్థులు మూడు రెజ్యూమ్‌లు, విద్యార్హత అసలు ధ్రువపత్రాలతో పాటు జెరాక్స్ కాపీలు, మూడ పాస్‌పోర్టు ఫోటోలు, రేషన్, ఆధార్ కార్డులతో హాజరుకావాలన్నారు. పూర్తివివరాలకు 18004252422,9010793422 నెంబర్లకు సంప్రదించ వచ్చని తెలిపారు.

ముఖ్యమంత్రే దోచేయమంటున్నారు

పెట్రోల్ బంకుల యాజమాన్యం అధ్యక్షుడు నారాయణరెడ్డి



మోటార్ ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమావేశంలో మట్లాడుతున్న నర్సింగరావు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: కష్టపడి చదువుకుని ఉద్యోగాలు సంపాధించి, బాధ్యతగా విధి నిర్వహణ చేద్దామనుకుంటున్న ఉద్యోగుల చేత దారి దోపిడీ చేసేయ్యమని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే ప్రోత్సహిస్తున్నారని విశాఖ జిల్లా పెట్రోల్ బంకుల యాజమాన్యాల అధ్యక్షుడు నారాయనరెడ్డి తెలిపారు. గురువారం పబ్లిక్ లైబ్రరీలో అఖిల భారత ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఒక్క ఏపీలో మాత్రమే ఒక్క లీటరు పెట్రోల్‌పై రూ.4 వ్యాట్ రూపంలో వసూలు చేస్తున్నారన్నారు. ఈ విధానం వలన రాష్ట్రంలో పెట్రోల్ వ్యాపారం పూర్తిగా పతనమైపోయిందన్నారు. పక్క రాష్ట్రాలైన కర్నాటక, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ,తమిళనాడు ఆయిల్ వ్యాపారం తరలిపోతోందన్నారు. శుభ్రంగా ఉద్యోగాలు చేసుకుందామనుకుంటున్న ఉద్యోగుల్ని రోడ్లపైకి వదిలి పెనాల్టీలు, ట్యాక్స్‌ల రూపంలో ప్రజల్ని దోచుకుతినమని సీఎం చంద్రబాబు చెబుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం హైవే డెవలప్‌మెంట్ సెస్ రూపంలో గత 27 ఏళ్లుగా ఒక్క లీటర్ పై రూ.2 అదనంగా వసూలు చేస్తుందని ఆవేదన వ్యక్తచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీవలన ప్రజలు కొనే ప్రతిఒక్క లీటర్ పెట్రోల్‌పై రూ.22 రాష్ట్రానికి, రూ.15 కేంద్రానికి పన్నుల రూపంలో చెల్లిస్తున్నామన్నారు. 2014లో క్రూడ్ ఆయిల్ అంతర్జాతీయ మార్కెట్లో రూ.117 వరకూ వుంటే ఇప్పుడది రూ.55లకు పడిపోయిందని అప్పుడు లీటర్ పెట్రోల్ రూ.67లు వుంటే ఇప్పుడు రూ.79 లకు చేరిందని దీన్నిబట్టే ప్రజల్ని ప్రభుత్వం దోచుకుంటున్న తీరు అర్థమవుతోందన్నారు. సిఐటియూ రాష్ట్రనాయకుడు సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ నూతన రోడ్డురవాణా బిల్లును తక్షణమే నిలిపి వేయాలన్నారు.పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలన్నారు. వాహన కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్, పెన్షన్ తో కూడిన చట్టం తేవాలన్నారు. డ్రైవర్లను ఇబ్బందిపెట్టే జరిమానాలు, అక్రమకేసులు ఆపాలన్నారు. ఈకార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టు ఇన్‌స్పెక్టర్ రవిశంకర్, విశాఖ ఆటో రిక్షా యూనియన్ ప్రధానకార్యదర్శి డి.అప్పలరాజు, సిఐటియూ నగరకార్యదర్శి ఎం.జగునాయుడు, లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అధ్యక్షుడు బి.సూరిబాబు, మోటారు ట్రాన్సుపోర్టు కార్యదర్శి కె.సత్యన్నారాయణ తదితరలు పాల్గొన్నారు.

పరువు హత్యనుంచి రక్షించండి

- మంత్రి మనవరాలు కావడంతో పోలీసుల అత్యుత్సాహం
- మహిళా చేతన సహకారంతో పోలీసు కమిషనర్‌ను ఆశ్రయిస్తాం
- ప్రేమజంట సంతోష్. బాలసంగీతా



ప్రెస్‌క్లబ్‌లో ప్రేమజంట

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: చట్టబద్ధంగా ఒక్కటైనా తమని ఎవరు విడదీయలేరని ప్రేమ వివాహం చేసుకున్న జంట ఎం బాలసంగీతా, ఎం. సంతోష్ బాబు అన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో మహిళా చేతనను ఆశ్రయించి గరువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆ జంట వివరాలు వెల్లడించారు. ఫేస్ బుక్ ద్వారా పరిచమయి, కులాలకు అతీతంగా ప్రేమించుకుని, చట్టబదంగా పెళ్ళి చేసుకున్నామని వెల్లడించారు. బాల సంగీతా మాట్లాడుతూ తమ ఇద్దరిని విడగొట్టాలని తమ బందవులు చూస్తున్నారని, ఇంట్లో తెలియకుండా గత నవంబర్‌లోనే విశాఖపట్నంలో ఇక ఆలయంలో వివాహం చేసుకున్నామని, అయితే దానిపై తమ బందవులను నచ్చజెప్పిన ఒప్పుకోకపోవడం పోగా తనను హౌస్ అరెస్టు చేశారని తెలియజేశారు. నెల రోజులుగా హింసించారని, అక్కడ నుండి ఈ ఫిబ్రవరి 25న బెంగుళూరు అక్కడ నుండి ఇద్దరం విశాఖ రిజిస్ట్రర్ కార్యాలయంలో పెళ్ళి చేసుకున్నామన్నా రు.మంత్రి పైడికొండ మాణిక్యాలరావు అన్నయ్య మనవరాలినని, రాజకీయ బలంతో తమ ఇద్దరినీ విడదీయడానికి సొంత ఊరు తాడేపల్లేగూడెం నుండి నలుగురు పోలిసులు పంపించి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరువు హత్య చేస్తామని కూడా చేస్తామని హెచ్చరించడంతో మహిళా చేతన సంఘం సహకారంతో పోలిసు కమిషనర్‌ను ఆశ్రయిస్తామని వెల్లడించారు. మహిళా చేతన కె. పద్మ మాట్లాడుతూ ఇక్కడ పోలిసులను ఆశ్రయించకుండా తాడేపల్లి గూడెం నుండి వచ్చిన పోలిసులు జంటను విడదీసి, వారి స్నేహితులను కూడా బెదిరించడం దారుణమన్నారు. మహిళా చేతన సంఘాన్ని ఆశ్రయించిన ఈ జంటను వారికి అప్పజెప్పే ప్రశక్తే లేదని తెలిపారు. ఈ సమావేశంలో సత్యవతి, మణి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

జిల్లా గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రామలింగం



గోడపత్రికను అవిష్కరిస్తున్న గిరిజన ఉద్యోగ సంఘం నేతలు

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: ప్రభుత్వ గిరిజన వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఈనెల 4వతేదీన రాష్ట్రవ్యాప్తంగా చేయ తలపెట్టిన మన్యం బంద్‌ను జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత గిరిజన ఉద్యోగ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు ఓరేటి రామలింగం తెలిపారు. గురువారం ఎంవీపీ గిరిజన భవన్‌లో బంద్‌కు సంబంధించి గోడపత్రికను ఆవిష్కరించి అనంతరం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అదే రోజు గిరిజన ప్రాంతం బంద్‌కు మద్దతుగా డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈనెల 7నుంచి 14తేదీ పరకూ జీవ్‌జాతా పేరుతో చైతన్య యాత్ర నిర్వహిస్తు న్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎ.సింహాచలంనాయుడు, సిహెచ్ కోటి, కె.సత్యన్నారాయణ, పి.కోటేశ్వరావు, కె.పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



విశాఖలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాస్తారోకో చేస్తున్న లాయర్ల సంఘం - న్యూస్‌లీడర్, విశాఖపట్నం

ప్రేమజంటకు భద్రత కల్పించాలి

మహిళా చేతన ప్రధాన కార్యదర్శి పద్మ



విలేకరుల సమావేశంలో మట్లాడుతున్న షేక్ బాషా

డాబాగార్డెన్స్ ,న్యూస్‌లీడర్: కుల, మతాలను వదిలి ఒక్కటిగా జీవిం చాలని ప్రేమవివాహం చేసుకు న్న జంటను విడదీసి పెళ్ళికొడుకును ఎలగైనా చంపుతామని హెచ్చరిస్తున్న బందువుల నుండి రక్షణ కల్పించాలని పోలిసులును మహిళా చేతన ప్రధాన కార్యదర్శి కె. పద్మ కోరారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఆనందపురం గ్రామానికి చెందిన చందక అప్పలనాయుడు కుమార్తె చందక సత్య షేక్ అజీర్ కుమారు డైన షేక్ బాషాను ప్రేమించి కుల మతాలకు అతీతంగా ప్రేమించుకు న్నారన్నారు. దీనికి పెద్దలు అంగీకరిం చపోవడంతో ఫిబ్రవరి 7వ తేదీన అన్నవరంలో సత్య, భాషాలు ఇరువురు ఇం టి నుండి పారిపోయి వివాహం చేసుకున్నారని వెల్లడించారు. కాగా తమ వివాహం చెల్లుబాటు అవుతదన్నా నేపంతో భాషా బందవులు ఇంటికి వచ్చా రని, అక్కడే కాపు కాసిన సత్య బందువులు ఆమెను బలవంతగా అక్కడనుండి తీసుకుని వెళ్ళిపోయారని చెప్పారు. ముందుగానే సత్య బందువులు తాను అలిగి ఇంటి నుండి వెళ్ళిపోయినట్టుగా ఆనందపురం పోలిసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారన్నారు. అనం తపురంలో వున్న పైడిబీమవరం దగ్గర ఒక గ్రామంలో అమ్మాయిన నిర్భందించారని, కాని సత్య అక్కడ నుంచి తన ఇష్టపడిన భాషా వద్దకు ఫిబ్రవరి 26న ఫోన్‌లో సంప్రదించి విజయనగరం వచ్చి ఇరువరు కలుసుకుని మహిళా చేతనను ఆశ్రయించడం జరిగిందని చెప్పారు. తన సంఘం తరుపున 27వ తేదీన సింహాచలంలో హిందూ సాంప్రాదాయ ప్రకారం వివాహం చేశామన్నారు. పెళ్ళి కుమార్తె బంధువులు మాత్రం భాషా కుటుంబాన్ని బెదిరించడం, భాషాను ఎలాగైనా చంపేస్తామని హెచ్చరిస్తున్నారని వెల్లడించారు. గ్రామ పెద్దల సమక్షంలోనే బెదిరించడంతో భాషా తల్లిదండ్రులు భయబ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. పోలీసులు జోక్యం చేసుకుని సత్య,భాషాల వివాహ హక్కును రక్షిస్తూ, వారి కుటుంబానికి చట్టపరమైన భద్రత కల్పించాలని మహిళా చేతన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన వధువువరులు షేక్ భాషా, సత్య, మహిళా చేతన నాయకులు మణి, మల్లేశ్వరి, సత్యవతి పాల్గొన్నారు.

మహిళలు చైతన్యవంతులైతేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- కార్మికశాఖ అధికారిణి కిరణ్మయి



సమావేశంలో మట్లాడుతున్న దుర్గారావు

డాబాగార్డెన్స్, న్యూస్ లీడర్:మహిళలు చైతన్యవంతులైతేనే రాష్ట్రం అర్ధికంగా అభివృద్ధి సాధించగలుగుతుందని కార్మిక శాఖాధికారిణి కిరణ్మయి అన్నారు .మహిళా కార్మికులు, యాజమానుల సమస్యలపై గురువారం ఉదయం డాబాగార్డెన్స్‌లోని వీజేఎఫ్‌లో జరిగిన చర్చావేదికలో అమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ శక్తి వంతమైన మహిళా లోకం ఏర్పడిన దేశం దేదీప్యమానంగా వెలుగు తుందన్నారు. మహిళా కార్మికులు, యాజమానులు ఒకరికొకరు అర్థం చేసుకొని విధులు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైజాగ్ జర్నలిస్టు ఫోరం కార్యదర్శి చోడిశెట్టి దుర్గారావు, టీడీపీ నాయకులు యర్రా౦విల్లి ప్రభాకర్, మహిళా యాక్షన్ జిల్లా సమన్వయకర్త బిందు, అవంతి కంప్యూటర్స్ డైరక్టర్ కోన ప్రకాష్, మహిళా యాక్షన్ కమిటీ ప్రొగ్రాం కో అర్డినేటర్ శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

సాధించే వరకు పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టత ఇవ్వకపోతే అవిశ్వాస తీర్మానం పెడతామని, వైసీపీ ఎంపీలు రాజీనామాలు చేస్తారని వైసీపీ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు.ప్రత్యేక హోదా పొందిన 11 రాష్ట్రాలు అన్ని రంగాల్లో ఏవిధంగా అభివృద్ధి చెందాయో తెలుసన్నారు. కాని ప్రత్యేక హోదా ఎమైనా సంజీవనా అంటూ చెబుతున్న చంద్రబాబు కు వైసీపీ గట్టిగా చెబుతుందని ప్రత్యేక హోదా సంజీవని అని, హోదా తోనే పరిశ్రమలు , ఉద్యోగాలు కల్పన వస్తాయని, తలసరి ఆదాయం పెరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో వున్న లోటును తన దుబారాతో రెండింతలు చేసిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. ఒక పక్క రాష్ట్రం అభివృద్ధి చెందింది అని చంద్రబాబు చెబుతున్నారని, నిజమే అభివృద్ధి జరిగిందని, కాని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జన్మభూమి కమిటీ సభ్యులు అందరూ అందిన కాడా దోచుకుని వారు మాత్రమే అభివృద్ధి చెందుతున్నారని ఎద్దేవా చేశారు. అవనీతి రంగంలో మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందిందని మండిపడ్డారు. నాలుగేళ్ళ నుండి ప్రత్యేక హోదా, రైల్వేజోన్, రాష్ట్ర ప్రయోజనాలుపై వైసీపీ అనేక పోరాటాలు చేస్తూవస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు రాబోట్టుకోవడానికి కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జీవిఎంసీ నుండి బారీ సంఖ్యలో కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి కలెక్టర్‌కు వినతి సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ విజయప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాధర్నాలో నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కొ అర్డినేటర్లు, వంశీకృష్ణ యాదవ్, తైనాల విజయకుమార్, కరణం ధర్మాన ప్రసాద్‌రావు, కోలాగురువులు, సత్తిరామకృష్ణ రెడ్డి, ససపల చంద్రమౌళీ, గణేష్, బొడ్డెటి ప్రసాద్, సూర్యనారాయణ రాజు, తిప్పల నాగిరెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, వరుదు కళ్యాణీ, గొల్లబాబురావు, కట్ల ఉమాశంకర్ అక్రమాని నిర్మల, రవిరెడ్డి, కొయ్యప్రసాద్‌రెడ్డి, గరికిన గౌరీ, రవిబాబు, జాన్‌వెస్లీ, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాలం! మాయాజాలం!!

(మొదటి పేజీ తరువాయి)

టెక్నికల్ పర్సన్స్ సమర్పించిన ప్లాన్ల తిరస్కరించి వారి జాబితాను పొందుపర్చారు. అయితే ఒక్కో ఎల్‌టీపీ సమర్పించిన తప్పుడు ధృవపత్రాలు కారణంగా ప్లాన్లు తిరస్కరించినప్పటికీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన వారి జాబితాలు అతి స్వల్పం. గాజువాక జోన్ పరిధిలో కేవలం 3గురి లైసెన్స్‌లను ఏడాది పాటు సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ, వుడా, జీవీఎంసీ, ఏపీఐఐసీ భూముల్లో ప్లాన్లు సమర్పించినందుకు ముగ్గురు ఎల్‌టీపీలపై చర్యలు తీసుకొన్నారు. ఎల్‌టిపిలతో టిపిఎస్‌లు, టిపిబివోలు కుమ్మక్కై సంస్థకు చేరాల్సిన 14శాతం ఒపెన్‌స్పేస్ కంట్రీబ్యూషన్‌ను పక్కదారి పట్టించి భోంచేస్తున్నారు. ఈ విషయంలో జీవీఎంసీ కమిషనర్ సైతం పలు సమీక్షా సమావేశాల్లో హెచ్చరించినప్పటికీ సిబ్బంది తీరు మారలేదు. దీనికి కారణం అంతా అన్‌లైన్, పని ఒత్తిడి కారణంగా పట్టించుకోలేక పోతున్నామని తప్పించుకోన్తున్నారు. గ్రామకంఠ, లేదా వుడా అప్రూవల్ పొందిన లేఅవుట్‌లలో మాత్రమే 14శాతం ఒపెన్ కంట్రీబ్యూషన్ వసూల్ చేయక్కర్లేదు. అనధికారిక లేఅవుట్‌లు, కొత్తగా అభివృద్ధి అవుతున్న ప్రాంతాల్లో ఓపెన్‌స్పేస్ కంట్రీబ్యూషన్ వసూల్ చేయాల్సి ఉంది. అయితే భవన నిర్మాణ దారుడు చెల్లించే అధిక మొత్తం ఓపెన్‌స్పేస్ కంట్రీబ్యూషన్ కావడంతో తప్పుదారులు తొక్కుతున్నారు. కొత్తగా ఏర్పడే వీధుల్లో నిర్మాణాలు సాగిస్తున్నా ఓల్డ్ కంజెస్టెడ్ గ్రామకంఠంగా పేర్కొని టిపిబివోలు, టిపిఎస్‌లు ఓపెన్‌కంట్రీబ్యూషన్ ఎగవేతకు సహకరిస్తున్నారు. అలాగే జోనింగ్ రెగ్యులేషన్, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా భవన నిర్మాణాలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఒక వేళ పట్టించుకొని ప్లాన్‌ను తిరస్కరించినప్పటికీ భవనాల నిర్మాణాలకు అటంకం చెప్పడం లేదు. దీంతో నిర్మాణదారులు తప్పుడు ధృవపత్రాలతో భవన నిర్మాణ ప్లానులు పొందుతున్నారు.

జీవీఎంసీ జోన్-5గాజువాక పట్టణ ప్రణాళికా విభాగంలో తప్పుడు ధృవపత్రాలతో ప్లాను అనుమతులు పొంది.

నిర్మాణాలు సాగిస్తున్న వైనంపై లీడర్ ప్రత్యేక కథనం..

బిల్డింగ్, లేఅవుట్, సబ్‌డివిజన్ అనుమతులు అంతర్జాలం ద్వారా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, టౌన్‌అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగాలు ద్వారా డెవలప్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం(ఎపిడిపిఎంఎస్) వెబ్‌సైట్‌ను ప్రవేశపెట్టింది. ఈ వెబ్‌సైట్ ద్వారా అనుమతులు పొందేందుకు లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్(ఎల్‌టిపి)లను అధికారిక ఎజెంట్‌లుగా పేర్కొన్నారు. భవన నిర్మాణదారుడు దరఖాస్తును ఎల్‌టిపి ద్వారా అన్‌లైన్‌లో అప్లై చేయాల్సి ఉంది. ప్రభుత్వ జీవో 119ప్రకారం, మాస్టర్‌ప్లాన్, జోనల్ డెవలప్‌మెంట్ ప్లానులకు అనుగుణంగా భవననిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేయాల్సి ఉంది. అయితే కొంతమంది ఎల్‌టిపిలు తప్పుడు ధృవపత్రాలతో, తప్పుడు సమాచారంతో ప్లాను అనుమతుల కోసం దరఖాస్తు చేస్తున్నారు. తప్పులను పోస్ట్ వెరిఫికేషన్‌లో పట్టుకోవల్సిన ప్లానింగ్ సిబ్బంది అవినీతి మత్తులో తప్పుల్ని చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో ఒక వైపు సంస్థ అదాయానికి గండి పడ్తుండగా, మరో పక్క మాస్టర్‌ప్లాన్, జోనల్ డెవలప్‌మెంట్ ప్లానులకు విఘాతం కల్గుతుంది. ఇందుకు ఉదాహరణగా పలు సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. దువ్వాడ సర్వేనెంబర్ 130/1,2,3లో జి.రమేష్ అనే వ్యక్తి భవన నిర్మాణానికి 1086/2541/బి/జెడ్-5/డిపిఎ/2017 బిఎ నెంబర్‌తో దరఖాస్తు చేసుకొన్నాడు. ఈ దరఖాస్తును ఎల్‌టిపి శంకర్ దేవర మణి సుధాకర్ డిపిఎంఎస్‌కు అప్‌లోడ్ చేశాడు. అయితే దరఖాస్తు దారుడు అన్‌అథరైజ్డ్ లేఅవుట్‌లో భవన నిర్మాణానికి దరఖాస్తు చేస్తూ ప్లాటు నెంబర్ 39 వుడా ఎల్ఆర్‌ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేసినట్లు ప్లాన్‌తో పత్రాలు సమర్పించాడు. నిజానికి రెసిడెన్షల్ భవనం కోసం దరఖాస్తు చేసిన భూమి మాస్టర్ ప్లాన్ ప్రకారం వ్యవసాయ భూమిగా పెర్కొన్నారు. దీంతో దరఖాస్తును టిపిఎస్ డి.తేజేశ్వరరావు తిరస్కరించారు. లోతుగా పరిశీలిస్తే అప్లికెంట్ సమర్పించిన వుడా ఎల్ఆర్‌ఎస్ ఫైల్‌నెంబర్ 6586/08/ఎల్-2 తప్పుడు ధృవపత్రంగా కొనుగొన్నారు. తప్పుడు ధృవపత్రం సమర్పించిన అప్లికెంట్, ఎల్‌టిపిలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవల్సిన టిపిఎస్ డి.తేజేశ్వరరావు అ పని చేయక పోగా భవన నిర్మాణానికి అనధికారికంగా అనుమతిచ్చారు. దీంతో ఇక్కడ మూడంతస్తుల భవననిర్మాణం సాగుతుంది. అలాగే దువ్వాడ సర్వేనెంబర్ సర్వేనెంబర్ 34లో డి.కోటిరెడ్డి అనే వ్యక్తి బిఎ నెంబర్ 1086/2570/బి/జెడ్-5/డిపిఎ/2016దరఖాస్తు రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణానికి దరఖాస్తు చేసుకొన్నాడు. అయితే మాస్టర్‌ప్లాన్ ప్రకారం ప్రతిపాదిత భూమి వ్యవసాయ భూమి కావడంతో ప్లాన్ అనుమతులు తిరస్కరించారు. అయినా ఈ భూమిలో మూడంతస్తుల వాణిజ్య భవనాన్ని నిర్మించారు. అనుమతులు తిరస్కరించినా భవనాలు యథావిధిగా నిర్మాణాలు సాగుతున్నాయి. ఈ విషయాన్ని ప్లానింగ్ సిబ్బందికి ఫిర్యాదులు చేసినా మామ్మూళ్ళ మత్తులో పట్టించుకోవడం లేదంటున్నారు. గాజువాక జోన్ పరిధిలో తప్పుడు ఎల్ఆర్‌ఎస్‌లో భవన నిర్మాణానికి దరఖాస్తులు చేసిన వారి సంఖ్య పదుల్లో ఉండటం అశ్చర్యం కల్గిస్తుంది. ఈ విషయంలో జీవీఎంసీ కమిషనర్ సమగ్ర దర్యాప్తుకు అదేశిస్తే మరిన్ని తప్పుడు ధృవపత్రాల గుట్టు రట్టవుతుంది. ముఖ్యంగా వాగులు, చెరువులు, కాలువల సమీపంలో నిర్మిస్తున్న భవనాల విషయంలో తప్పుడు ఎల్ఆర్‌ఎస్ ధృవపత్రాలతో దరఖాస్తులు అందుతున్నట్లు తెలియవచ్చింది.

వేదఘోష

(మొదటి పేజీ తరువాయి)

దేవస్థానం భావించింది. ఎక్కడ ప్రారంభించాలి అన్న మీమాంస వచ్చినప్పుడు తలవనితలంపుగా విజయనగరానికి సమీపంలో చాకలిపేట గ్రామం వద్ద ఏర్పాటు చేసిన రామనారాయణం ప్రాజెక్టు నిర్వాహకులు ముందుకు వచ్చారు. తమ ప్రాజెక్టులోనే అవకాశం కల్పించారు. రామనారాయణం ప్రాజెక్టు పరిధిలోని ఒక భవనాన్ని వేదపాఠశాలలో అభ్యాసన చేసేవారికి భోజన వసతి సౌకర్యాన్ని కల్పించారు. రామనారాయణంలోని కొన్ని గదులను పాఠశాలకు కేటాయించారు. అప్పటి నుంచి రామనారాయణంలోనే వేదపాఠశాల కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ వేద పాఠశాలలో సామవేదానికి చెందిన మూడుశాఖలలో అభ్యాసన బోధిస్తున్నారు. ఒక్కొక్కశాఖకు ఇరువురు వేదపండితులు అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. సామవేదాన్ని నేర్చుకొనేందుకు 50 మంది అభ్యాసకులు చేరారు. శ్రీవేంకటేశ్వర వేదపాఠశాల పేరున కొనసాగుతున్న ఈ పాఠశాలలో కేవలం బ్రాహ్మణులకు మాత్రమే అవకాశం ఉంది. ఈ వేదపాఠశాలలో అధ్యయనం పూర్తయిన తరువాత వారికి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని దేవాలయాల్లో శాశ్వత అర్చకత్వాన్ని అవకాశం కల్పిస్తున్నారు.

కేటాయింపులు సరే.. అనుమతులేవి?

ఈ పరిస్థితుల్లో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు విజయనగరంలోని వేదపాఠశాలకు శాశ్వత భవన వసతి సదుపాయాన్ని కల్పించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రామనారాయణానికి దగ్గరలో సారిక గ్రామ పంచాయితీ పరిధిలోని 1.86 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. ఈ స్థలాన్ని ఇచ్చేందుకు సారిక గ్రామ పంచాయితీ కూడా ముందుకు వచ్చింది. ఈ స్థలంలో అభ్యాసకుల వసతి సౌకర్యానికి భవనాన్ని నిర్మించేందుకు కోటి 30 లక్షల రూపాయలను తిరుమల తిరుపతి దేవస్థానం కేటాయించింది. ఈ నిధులతో భవన నిర్మాణం పూర్తయింది. అయితే ఈ భవనం ముందు పది అడుగుల లోతులో పెద్ద గొయ్యి ఉండడం, ప్రహరీగోడ లేకపోవడంతో అభ్యాసకులను ఈ భవనంలోనికి తరలించేందుకు నిర్వాహకులు తటపటాయిస్తున్నారు. ప్రహరీ గోడకి కూడా నిధులు కేటాయించాలని టిటిడికి ప్రతిపాదించారు. అసలు సమస్య ఇక్కడే మొదలైంది. ఈ స్థలాన్ని టిటిడి వేదపాఠశాలకు కేటాయిస్తున్నట్లు సారిక పంచాయతీ తీర్మానం చేసినట్లు దాఖలాలు లేవు. సరికదా భవన నిర్మాణానికి సంబంధించి ఎలాంటి అనుమతులను తీసుకోలేదు. అసలు ప్రాథమికంగా ఎలాంటి అనుమతులు లేకుండా టిటిడి అధికారులు ఎలా నిధులు కేటాయించారన్నది ఆ గోవిందుడే సమాధానం చెప్పాలి. ఎందుకంటే అధికారికంగా అనుమతి పత్రాలు లేకుండా టిటిడి నిధులు కేటాయించదు. కానీ ఇక్కడ అది ఎలా జరిగిందన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న. ఇప్పుడు అదే పెనుసమస్యగా మారింది. ప్రస్తుతానికి మాత్రం ఎవరూ ఏమీ మాట్లాడడం లేదు. వేదపాఠశాల బోధన అంతా రామనారాయణంలోనే జరుగుతోంది. అదే రామనారాయణం ఆధ్వర్యంలోనే భోజన వసతి సౌకర్యం కూడా కొనసాగుతోంది. లక్షలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించిన దానిని వినియోగించుకోలేని దుస్థితిలో ఉన్నారు. సాంకేతికంగా ఈ సమస్యలు చివరికి ఎలాంటి కష్టాన్ని తెచ్చిపెడతాయోనని పాఠశాల నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మిగిలిన అన్ని విషయాల్లోనూ నిబంధనల గురించి మాట్లాడే టిటిడి అధికారులు ఈ విషయంలో ఎందుకు తప్పటడుగు వేసారో కలియుగదైవం ఆ వేంకటేశ్వరస్వామికైనా సమాధానం చెప్పుకోవాలి.

రోటామాక్ బాటలో శ్రీ లక్ష్మీ కొటిన్స్

(మొదటి పేజీ తరువాయి)

అగర్వాల్ మొత్తం 16 బ్యాంకుల్లో రూ.3,972 కోట్ల మేర కుంభకోణానికి పాల్పడ్డాడు. దీంతో సీబీఐ, ఈడీ రంగంలోకి దిగాయి. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరుకు చెందిన శ్రీ లక్ష్మీ కాట్సిన్ లిమిటెడ్ సంస్థ ..సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాతోపాటు మొత్తం 16 బ్యాంకుల నుంచి అగర్వాల్ పెద్ద ఎత్తున రుణాలు తీసుకుని ఎగవేసింది. వస్త్రవ్యాపారంతో పాటు ఆటోమొబైల్ బ్లాస్ట్‌ప్రూఫ్ వ్యాపారం కూడా నిర్వహిస్తోంది.. అయితే క్రమంగా పెట్టుబడి మొత్తం కంటే నష్టాలు పెరిగిపోతుండటంతో కంపెనీ పునరుద్ధరణ అసాధ్యంగా మారింది. చివరకు నష్టాలు రూ. 1646.12 కోట్లకు చేరుకున్నాయి. దీర్ఘకాలిక రుణాలు రూ. 2406 కోట్లు కాగా, స్వల్పకాలిక రుణాలు రూ. 937 కోట్లున్నాయి. ఇలా మొత్తం16 బ్యాంకుల (సిండికేట్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎగ్జిమ్ బ్యాంక్, ఒరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, ఐడిబిఐ బ్యాంక్, విజయా బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, సరస్వత్ బ్యాంక్, అంధ్రా బ్యాంక్, ఎడెల్‌వీస్ ఎస్టేట్) నుంచి రూ. 3972 కోట్ల రుణాలను చెల్లించకుండా ఎగ్గొట్టింది. దీంతో కంపెనీ అధినేత అగర్వాల్ దేశం విడచిపోయారని, అప్పులను తీర్చే అవకాశమే లేదంటూ వార్తలు వ్యాపించాయి. అయితే ఈ వ్యవహారంపై కంపెనీ ఎండీ అగర్వాల్ స్పందించారు. నీరవ్‌మోదీ, రొటొమాక్ కుంభకోణంతో తమను పోల్చవద్దని మండిపడ్డారు. రుణమొత్తాలను తమ ఫ్యాక్టరీలలో పెట్టుబడులు పెట్టామనీ, తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోలేదని వివరణ ఇచ్చారు. రాబోయే మూడు నాలుగు నెలల్లో సమస్యను పరిష్కరించుకుంటామని వెల్లడించారు. విదేశాల్లో అస్తులు కొనుగోలు చేశారని, త్వరలోనే దేశం విడిచిపోనున్నారనే వార్తలను ఆయన తోసిపుచ్చారు. బ్యాంకులోన్ల ద్వారా అస్తిని కొనుగోలు చేశానని ఎవరైనా నిరూపిస్తే..వాళ్ళ తన తల నరకవచ్చువంటూ సవాల్ చేశారు.

స్విమ్మర్ ప్రశాంత్ కర్మాకర్‌పై మూడేళ్ల నిషేధం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లిన స్విమ్మింగ్ జట్టుకు కోచ్‌గా కూడా పని చేశాడు. ఇంతటి సీనియర్ ఆటగాడిపై భారత ఒలింపిక్ సంఘం వేటు వేయడానికి ప్రధాన కారణం అతని చేతలే. జెను.. మహిళా స్విమ్మర్లు స్విమ్మింగ్ చేస్తుంటే ప్రశాంత్ వీడియోలు తీశాడు. విచారణలో ఇది నిజమని తేలడంతో ఒలింపిక్ సంఘం ఈ కఠిన నిర్ణయం తీసుకోవల్సి వచ్చింది. 2011లో అర్జున, 2015లో మేజర్ ధ్యాన్‌చంద్, 2014లో టీమ్ అవార్డులతో పాటు 2009, 2011లో స్విమ్మర్ అఫ్ ద ఇయర్‌గాను ప్రశాంత్ నిలిచాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరరుతువు
ఫాల్గుణ మాసం
శుక్లపక్షం

పూర్ణిమ ఉ. 6:22 వరకు
బ.పాఢ్యమి (మర్నాడు సూ.ఉ.ముందు)తె.4:06వరకు
పుబ్బ రా. 9:58 వరకు
వర్జ్యం ఉ.7:04 నుండి 8:35 వరకు
మరల వర్జ్యం (మర్నాడు సూ.ఉ.ముందు) తె.4:48 వరకు
దు.ము.ప. 8-20 నుండి 9-27 వరకు
పు.దు.ము. మ.12-23 నుండి 1-21 వరకు
రా.కా.ప.10-28 నుండి 12-11 వరకు

మానవ తప్పిదం

బాలల భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ధరంపూర్ దుర్ఘటన సూచిస్తున్నది. మన దేశంలో ప్రతి రోజు 43 మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారనేది దిగ్భ్రాంతికరమైన విషయం. పిల్లల భద్రతకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను మన దేశంలో పాటించడమే లేదు. పిల్లలను బడికి, ఇంటికి సురక్షితంగా తరలించే విషయమై కఠిన నిబంధనలను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలె. పాఠశాల బస్సులు, డ్రైవర్లకు సంబంధించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలె. ఎక్కడ ప్రమాదాలకు అవకాశం ఉన్నదో గుర్తించి చర్యలు తీసుకోవాలె. తల్లిదండ్రులకు కూడా భద్రతా సూత్రాలను బోధించి చైతన్యపరుచాలె. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా మీన్సాపూర్‌లో కారు ఢీకొని తొమ్మిదిమంది బడిపిల్లలు మరణించడం అత్యంత దారుణం. ఈ దుర్ఘటనలో మరో పన్నెండు మంది పిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మొత్తం ఉదంతం రాజకీయవ్యవస్థ ఎంత మొద్దుబారిపోయి ఉన్నదో వెల్లడిస్తున్నది. ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని దవాఖానకు తరలించడం వాహనం నడిపేవారి బాధ్యత. కానీ వాహనాన్ని నడుపుతున్న బీజేపీ నేత మనోజ్ బైఠా ప్రమాదం సృష్టించిన బీభత్సాన్ని పట్టించుకోకుండా వెళ్ళిపోయాడు. బడిపిల్లలు ఉండేచోట వాహనాన్ని జాగ్రత్తగా నడపాలనే కనీస అవగాహన ఉన్నా ఈ ప్రమాదం జరుగకపోయేది. ఈ ఉదంతంలో బీహార్ ప్రభు త్వం, బీజేపీ నాయకత్వం వ్యవహరించిన తీరు కూడా బాధ్యతారహితంగా ఉన్నది. తమ పార్టీ నాయకుడే ప్రమాదకారకుడని మొదటే అంగీకరించి చర్య తీసుకుంటే హుందాగా ఉండేది. కానీ మొదట్లో ప్రమాదకారకులు ఎవరో తెలువలేదు. వాహనంపై ఉన్న బీజేపీ గుర్తు మూలంగా ఆ పార్టీ నాయకుడనేది మొదట వెల్లడైంది. ఆ తరువాత ఆ వాహనం యజమాని మనోజ్ బైఠా అనేది వెల్లడైంది. అయినా అతడిని పోలీసులు అరెస్టు చేయలేదు. బీజేపీ నాయకులు బైఠా తమ పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని బుకాయించారు. బైఠా వాహనంలో ఉన్నాడా లేడా అనే సందిగ్ధం నెలకొన్నది. కానీ సీసీటీవీ దృశ్యాల ఆధారంగా బైఠా స్వయంగా వాహనం నడుపుతున్నాడని వెల్లడైంది. ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా మారుతుండటంతో బీజేపీ నాయకులు బైఠాను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించక తప్పలేదు. బైఠా స్వయంగా వచ్చి లొంగిపోయే వరకు పోలీసులు అతడిని అరెస్టు చేయనే లేదు. బైఠా వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించి ఉన్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీహార్‌లో మద్య నిషేధం అమలులో ఉన్నందున ఈ ఆరోపణలకు మరింత ప్రాధాన్యం ఏర్పడ్డది. బీహార్‌లో జేడీయూ- బీజేపీ కూటమి అధికారంలో ఉన్నందున బైఠాను పోలీసులు వెంటనే అరెస్టు చేయలేదనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. ధరంపూర్‌లో జరిగిన ప్రమాదానికి అధికార యంత్రాంగం కూడా బాధ్యత వహించక తప్ప దు. ఈ సర్కారు బడి 77వ నెంబరు జాతీయ రహదారికి యాభై మీటర్ల దూరంలోనే ఉన్నది. పిల్లలు ప్రతిరోజు బడికి వెళ్ళిరావాలంటే, ఈ రహదారి దాటాల్సిందే. దగ్గర్లోనే అతివేగంగా వాహనాలు తిరుగాడుతుంటాయి. బడిని అక్క డి నుంచి వేరే చోటికి మార్చాలని పేద తల్లిదండ్రులు ఎంతోకాలంగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కానీ అధికార యంత్రాంగం పట్టించుకోలేదు. ఏదో ఒక రోజున ఘోర ప్రమాదం జరుగవచ్చునని తల్లిదండ్రులు భయపడుతూనే ఉన్నారు. ఇప్పుడు ఆ ఘోరం జరిగిపోయింది. అందుకే ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు ఆగ్రహంతో జాతీయ రహదారిపై రాకపోకలను అడ్డుకున్నారు. ప్రమాదంలో పిల్లలు మరణించిన వెంటనే ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి నాలుగేసి లక్షల రూపాయల పరిహారాన్ని ప్రకటించింది. ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. కానీ ప్రభుత్వ యంత్రాంగం ముందే తల్లిదండ్రుల విజ్ఞప్తిని ఆమోదించి, బడిని వేరేచోటికి తరలించినట్టయితే పిల్లల ప్రాణాలు పోకపోయేవి. ఎంతో ఒత్తిడి వస్తే తప్ప స్పందించలేనంతగా ప్రభుత్వ యంత్రాంగం మొద్దుబారిపోయి ఉన్నది. ఇటీవలనే ఒక రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట అనేకమంది ప్రాణాలను హరించింది. పాతకాలపు ఈ ఒక్క వంతెన సరిపోవడం లేదని మరిన్ని నిర్మించాలని ఎంతోకాలంగా ప్రయాణికులు కోరుతున్నా పట్టించుకొనేవారు లేరు. ఒక దుర్ఘటన జరిగిన కొందరు బలైతే కానీ అధికార యంత్రాంగంలో చలనం రావడం లేదు. ఇది పాలనా సంస్కృతికి సంబంధించిన అంశం. ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా, చురుకుగా ఉంటే అనేక సమస్యలు అతి సులభంగా పరిష్కారమైపోతాయి. బాలల భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా ధరంపూర్ దుర్ఘటన సూచిస్తున్నది. మన దేశంలో ప్రతి రోజు 43 మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారనేది దిగ్భ్రాంతికరమైన విషయం. పిల్లల భద్రతకు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను మన దేశంలో పాటించడమే లేదు.

మోడీ-హసన్ స్నేహ గీతం




భారత్ ఇరాన్‌ల మధ్య చిరకాల స్నేహబంధం ఉన్నా తరచుగా వచ్చిపడే సమస్య లతో అది ఒడిదుడుకులే ఎదుర్కొంటున్న దశలో ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహాని ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకూ మూడు రోజులు భారత్‌లో పర్యటించడంతో పాటు వివిధ రంగాల్లో తొమ్మిది ఒప్పం దాలు కుదుర్చుకున్నారు. మన దేశం ఆధ్వర్యంలో ఇరాన్‌లో చాబహార్ ఓడరేవు నిర్మాణం తొలి దశ గత డిసెంబర్‌లో పూర్తయింది. దాని కార్యకలాపాల నిర్వహణలో పాలుపంచుకోవడం, సరుకులపై ద్వంద్వ పన్నుల నివారణ, వైద్యం, ఇంధన రంగాల్లో సహకారం, నేరస్తుల అప్పగింత తదితర ఒప్పందాలు ఇప్పుడు కుదిరాయి. మన దేశంతో ఉన్న చెలిమికి ఇరాన్ ఆదినుంచీ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ఉగ్రవాదం విషయంలో మన దేశం వైఖరికి మద్దతు పలుకుతోంది. భద్రతా మండలిలో మనకు శాశ్వత సభ్యత్వం రావాలని కోరుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీ 2016లో ఆ దేశంలో పర్యటించాక దానికి కొనసాగింపుగా రౌహాని ఇక్కడికొచ్చారు. ఇరాన్‌పై కయ్యానికి కాలుదువ్వుతున్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ వచ్చి వెళ్లిన నెల రోజులకు ఈ పర్యటన జరిగింది. పరస్పరం శత్రు దేశాలుగా భావించుకుంటున్న రెండు దేశాలతో ఏకకాలంలో మిత్రత్వం నెరపడం కాస్త కష్టమైన విషయమే. లౌక్యంగా వ్యవహరించడం, ఎవరి దగ్గర వారి మాట మాట్లాడటం, సర్ది చెప్పడానికి ప్రయత్నించడం వంటివి ఎల్ల కాలమూ ఉపయోగపడవు. దానికి పరిమితులు ఉండి తీరతాయి. అటు పాకి స్తాన్‌తోనూ, ఇటు భారత్‌తోనూ స్నేహాన్ని కొనసాగించడం... అదే సమయంలో పాక్‌కు సైనిక సాయం అందిస్తుండటం, ఇద్దరికీ ఆయుధాలు అమ్మడం ఒక్క అమెరికాకే చెల్లింది. ఇరాన్‌కు పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, తుర్క్మెనిస్తాన్, ఇరాక్, సిరియా, టర్కీ, అజర్‌బైజాన్‌లు ఇరుగుపొరుగు దేశాలుగా ఉన్నాయి. ఇరాక్‌తో కొన్ని దశాబ్దాల క్రితం ఇరాన్‌కు పొరపొచ్చాలు రావడం... అవి యుద్ధానికి దారి తీయడం చరిత్ర. ఇప్పుడవి మిత్ర దేశాలే. సౌదీ అరేబియా, యూఏఈ, ఒమన్‌లకూ... ఇరాన్‌కూ మధ్య పర్షియన్ జలసంధి ఉంది. అయితే పరస్పరం సరిహద్దుల్లేని ఇజ్రాయెల్‌తో, అసలు పశ్చిమాసియాకు దరిదాపుల్లోనే లేని అమెరికాతో దానికి శత్రుత్వం అధికం. ఈ శత్రుత్వం అన్ని ప్రపంచ దేశాలతోపాటు మన దేశంపై కూడా ప్రభావం చూపుతోంది. సమస్యంతా ఇదే. జార్జి బుష్ పాలనలో, ఒబామా తొలి దశ పాలనా కాలంలో ఇరాన్‌తో మన దేశం చెలిమికి అమెరికా నుంచి ఆటం కాలెదురయ్యాయి. ఇరాన్ అణ్వాయుధాల తయారీకి పూనుకుంటున్నదని ఆరో పించి అమెరికా ఆంక్షలకు దిగింది. అనంతరకాలంలో భద్రతామండలి ద్వారా కూడా వాటిని అమలు చేయించింది. మన ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి ఈ ఆంక్షలు పెద్ద ఆటంకంగా మారాయి. అలాగే మన దేశం నుంచి ఇరాన్‌కు అందాల్సిన సాయాన్ని అడ్డుకున్నాయి.

చమురు, గ్యాస్, పెట్రో కెమికల్స్ తదితర రంగాల్లో పెట్టుబడులకు కూడా అవి అవరోధమయ్యాయి. వీటి పర్యవసానంగా ఇరాన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినడంతోపాటు అక్కడి ప్రజానీకం పడరాని పాట్లు పడ్డారు. ఔషధాలు, వైద్య పరికరాలపై ఆంక్షలు లేవని చెప్పినా, చెల్లింపుల మార్గాలన్నీ మూతపడటంతో అవి కూడా నిలిచిపోయాయి. ఫలితంగా లక్షలాది మంది మృత్యువాత పడ్డారు. చాబహార్ ఓడరేవు నిర్మాణానికి మన దేశం దాదాపు ఒప్పందం ఖరారు చేసుకోబోతుండగా అది కాస్తా నిలిచిపోయింది. ఇలాంటి సమయంలో సైతం ఇరాన్ మన దేశాన్ని అర్థం చేసుకుంది. ఒబామా తన పాలన ముగు స్తున్న దశలో మరో అయిదు దేశాలను కలుపుకొని ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో ఆంక్షల సడలింపు మొదలైంది. ఇరాన్‌లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు లభించాయని ప్రపంచ దేశాలతోపాటు మన దేశం కూడా అంచనా వేస్తున్న తరుణంలో ఒబామా అనంతరం అమెరికాలో ట్రంప్ ఏలుబడి ప్రారంభమైంది. మళ్లీ అనిశ్చిత వాతావరణం అలుముకుంది. ఇరాన్‌తో కుదిరిన అణు ఒప్పందాన్ని సవరించాలని ట్రంప్ పట్టుబడుతున్నారు. అందుకు అంగీకరిం చకపోతే ఒప్పందం నుంచి వైదొలగుతామని బెదిరిస్తున్నారు.

ఒకప్పుడు అమెరికా చెప్పినదానికల్లా వంతపాడే అలవాటున్న బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు ఇప్పటికైతే ట్రంప్ తీరును గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. అకారణంగా పేచీకి దిగి పెట్టుబడులు పెట్టడానికొచ్చిన విస్తృత అవకాశాలకు ఆయన గండి కొడుతున్నారని ఆరోపిస్తు న్నాయి. అయితే ఆ ఒప్పందానికి రేపు మే నెలలో ట్రంప్ మంగళం పాడితే ఏం చేస్తాయన్నది చూడాలి. మాట నిలకడలేని ట్రంప్ వెనక చేరి నష్టపోవడానికి అవి సిద్ధపడకపోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో తన మిత్రులెవరో, గోడ మీద పిల్లివాటంగా మిగిలేదెవరో తేల్చుకోవడానికి ఇరాన్ సమాయత్తమవుతోంది. అందుకే రౌహానీ భారత్ పర్యటనకొచ్చారు.

పశ్చిమాసియాలో పరిస్థితులు రోజురోజుకూ మారుతున్నాయి. ఇటీవల తన ఎఫ్16 విమా నాన్ని సిరియా కూల్చేశాక ఆగ్రహించిన ఇజ్రాయెల్... దీని వెనక ఇరాన్ హస్తమున్నదని ఆరోపించింది. ఇక సిరియాతో కాక నేరుగా ఇరాన్‌తోనే తల పడతామంటున్నది. ఉన్నకొద్దీ ఈ ఘర్షణ వాతావరణం పెరిగేలా ఉంది తప్ప చక్క బడే సూచనలు కనిపించడం లేదు. కారణాలు వేరే కావొచ్చుగానీ చాబహార్ పనులు నత్తనడకన సాగడం వెనక అమెరికా ఒత్తిళ్లు ఉన్నాయన్న అనుమానం ఇరాన్‌కు కలి గింది. మన దేశం వెనకడుగేస్తే సాయం అందించడానికి చైనా సిద్ధంగా ఉంది. అలాగే చైనా, రష్యాలు పాక్ సహకారంతో అఫ్ఘాన్‌లో శాంతి స్థాపనకు చేస్తున్న యత్నాలపైనా ఇరాన్ ఆసక్తి ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలో మన దేశం స్వీయ ప్రయోజనాలకు ప్రాధాన్యమీయాలి. ఇరాన్‌తో మనకున్న సంబంధాల విషయంలో అమెరికాకు అసం తృప్తి ఉన్నా, ఇజ్రాయెల్, సౌదీలకు అభ్యంతరాలున్నా ఆదినుంచీ మనతో చెలిమికి ప్రాధాన్యమిస్తున్న ఇరాన్ తో దౌత్యబంధాన్ని మరింత పటిష్టం చేసుకోవడం అన్ని విధాలా అవసరం. రౌహానీ పర్యటనతో ఇరు దేశాల మధ్యా అపోహలన్నీ తొలగి, దృఢమైన సంబంధాలకు పునాది పడిందని ఆశించాలి.

బుద్ధుడు సందేశాలు



స్త్రీలూ - సంఘం

లోగడ యశోధర తనను కూడా సంఘంలో చేర్చుకోవలసిందని బుద్ధుడిని మూడుసార్లు అర్థించింది. కాని బుద్ధుడు ఆమె కోరికను మన్నించలేదు. ఇప్పుడు పంఎపుడు తల్లి ప్రజాపతి, యశోధరను, ఇంకా అనేక మంది స్త్రీలను తీసుకొని తథాగతుని వద్దకు వెళ్ళి వీళ్ళందరికి దీక్ష ఇచ్చి శిష్యులుగా సంఘంలో చేర్చుకొమ్మని మనస్ఫూర్తిగా కోరింది. సంఘంలో స్త్రీలను చేర్చుకొంటే వచ్చే అనర్థాలను ఊహించి, బుద్ధుడు ఇది తగని పని, ఇందువల్ల వెయ్యేళ్ళు మనవలసిన ఈ మతం, 500 ఏళ్ళకే సంఘంలో చేరి ఆధ్యాత్మ జీవితం గడపాలనే వారి ఉత్సాహాన్ని కాదనలేక, వారి నందరిని శిష్యులుగా చేర్చుకొనడానికి అంగీకరించారు.

అప్పుడు పూజనీయుడైన ఆనందుడు బుద్ధునితో ఇలా అన్నాడు. మహాత్మా! స్త్రీలు ఇళ్ళూ వాకిళ్ళూ వదిలి, తథాగతుడు బోధించినట్లుగా ఆయన సిద్ధాంతం, క్రమశిక్షణ పాటించి, సంచార జీవితం గడపడం సాధ్యమవుతుందా? బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన ఫలితం వారికి లభిస్తుందా? జనన మరణ చక్రం నుంచి విముక్తి పొందగలరా? రుషులు కాగలరా? బుద్ధుడు ఆ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇలా చెప్పాడు. ఆనందా! స్త్రీలు అన్నిటికీ సమర్థులే. బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి సంఘంలో చేరి క్రమశిక్షణతో సాధన చేస్తే సత్ఫలితాలు పొందుతారు. జనన మరణ వలయాన్ని ఛేదించుకొని, సంసార సాగరాన్ని తరిస్తారు. ముక్తిని పొందగలరు. మహర్షులూ కాగలరు. ఆనందా! ఆలోచించు. ప్రజాపతి ఔదార్యం, దాతృత్వం ఎంత ఘనమైనవో జ్ఞాపకం తెచ్చుకో, బుద్ధుని తల్లికి ఆమె సోదరి. తల్లి మరణించగా బాలుడైన సిద్ధార్థుని ఆమె పెంచి పెద్ద చేసింది. ఆలనా పాలనా చూచింది. కాబట్టి స్త్రీలు సర్వ సమర్థులు. సంఘంలో చేరి సాధన చేయవచ్చు. ఇళ్ళు విడిచి భిక్షుణులై సంచార జీవితం గడపవచ్చు. ఆవిధంగా స్త్రీలకు సంఘంలో స్థానం లభించింది. ప్రజాపతి బుద్ధునికి ప్రథమ శిష్యురాలు అయ్యింది. భిక్షుణిగా దీక్ష చేపట్టింది.

తదనంతరం భిక్షువులు బుద్ధుని సమీపించి ఇలా అడిగారు. ఓ తథాగతా! ప్రభూ సర్వసంగ పరిత్యాగులైన శ్రమణులు, స్త్రీల పట్ల ఎలా ప్రవర్తించాలో నిర్దేశించండి. అందుకు బుద్ధుడు సమాధానం చెబుతూ ఇలా ఉపదేశించాడు. స్త్రీని చూసే విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

దిన ఫలాలు

శుక్రవారం -2-3-2018

మేషం : చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

వృషభం: కుటుంబ సభ్యులతో ఏర్పడిన విబేధాలు తొలగుతాయి. ఆరోగ్య, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు. దీర్ఘకాలిక సమస్యలు కొంతవరకు తీరుతాయి.

మిథునం : ఆర్థిక ప్రగతి సాధిస్తారు. బాకీలు వసూలవు తాయి. పనులలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో ముందడుగు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

కర్కాటకం : బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణబాధలు తొలగుతాయి. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకంగా ఉంటాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

సింహం :పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. సన్నిహితుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం.

కన్య :ఉద్యోగాలలో మంచి మార్పులు ఉంటాయి. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

తుల :వివాహ, ఉద్యోగయత్నాలలో పురోగతి సాధిస్తారు. ఆర్థికలాభాలు అందుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

వృశ్చికం : దూర ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సోదరులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

ధనుస్సు : వృత్తి, వ్యాపారాలలో ముందంజ వేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. సన్మానయోగం వుంటుంది.

మకరం : కొత్త పెట్టుబడులకు అనుకూలమైన కాలం. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. సోదరులతో ఏర్పడిన విబేధా లు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

కుంభం : మిత్రుల సహకారంతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

మీనం : దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. దూరప్రాంతాల నుంచి విలువైన సమాచారం.

ఆరోగ్యం

అలర్జీకి కారణాలు అనేకం. అయితే దుమ్మూ ధూళి వల్ల కూడా అలర్జీ రావొచ్చు. వీటిలోని హానికారక సూక్ష్మక్రిములే అందుకు కారణం. ముక్కు కారడం, ఒంటిపై దద్దుర్లు, కళ్లు మంట పుట్టడం, నీరు కారడం కూడా అలర్జీ సంకేతాలే. కాబట్టి దుమ్ముధూళిని వీలైనంత మేరకు ఎప్పటికప్పుడు తొలగించుకోవాలి.

ж దుప్పట్లూ, బెడ్‌షీట్లూ, తలగడ కవర్లూ... ఇలా అన్నింటిని వేడినీటిలో నానబెట్టి ఉతకాలి. ఆ తరువాత ఎండలో ఆరేయాలి. అప్పుడే అలర్జీకి కారణమయ్యే సూక్ష్మక్రిములన్నీ పోతాయి. మంచం మీద వేసే దుప్పట్లూ, దిండు గలేబుల్ని వారానికోసారి మారుస్తూ ఉండాలి.

ж ఫర్నిచర్‌ను శుభ్రం చేసిన వస్త్రాన్ని ఒకసారి కంటే వాడకూడదు. వెంటనే ఉతికేయాలి.

ж ఇంటిని శుభ్రం చేసే సమయంలో ముక్కూ, నోటికి అడ్డుగా వస్త్రాన్ని కట్టుకోవడం మంచిది.

ж ఇంట్లో బూజు దులిపే కార్యక్రమం పెట్టుకున్నపుడు మంచం, సోఫాలూ, ఎలక్ట్రానిక్ వస్తువులపై ప్లాసిక్ కవర్‌ను కప్పేయాలి. దాంతో వాటిమీద దుమ్ము పడదు.

ж కార్పెట్లూ, సోఫాలూ, మంచాలను వారంలో ఒకటిరెండుసార్లు శుభ్రం చేస్తేనే మంచిది. లేదంటే దుమ్మూధూళి పేరుకుపోయి అలర్జీ వచ్చే ప్రమాదం ఉంది.



అలర్జీ రాకుండా

ж పరదాలను కూడా తరచూ మారుస్తుండాలి. లేదా నెలకోసారి అయినా వేడినీటితో శుభ్రం చేయాలి.

ж కుక్కపిల్లలూ, బొమ్మలూ... ఇలా దుమ్ము వెంటనే ఎక్కువగా పేరుకుపోయే వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉంటే అలర్జీకి దూరంగా ఉండొచ్చు.

చరిత్రలో మార్చి 2



1807: అమెరికా కాంగ్రెస్ బానిసలను దిగుమతి చేసుకోవడాన్ని చట్టపరంగా నిషేధించింది.

1935 : ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్పీకర్ గా పనిచేసిన దుద్దిల్ల శ్రీపాద రావు జననం.

1836: టెక్సాస్ విప్లవం ద్వారా టెక్సాస్ రిపబ్లిక్ కు మెక్సికో దేశం నుండి స్వతంత్రం లభించింది.

1956: మొరాకో దేశానికి ఫ్రాన్స్ నుండి స్వాతంత్ర్యం లభించింది.

1949: స్వాతంత్ర సమరయోధురాలు మరియు కవయిత్రి సరోజినీ నాయుడు మరణం.(జ.1879).

1962 : తెలుగు కవిత్వంలో బహుత్ ఖూబ్ యాకూబ్ అని చేకూరి రామారావు(చేరా) గారి ఆంధ్రజ్యోతి పత్రిక చేరాతలు శీర్షికలో కొనియాడబడిన కవి యాకూబ్ జననము.

1977 : ఆంగ్ల భాషలో గాయకుడు, గేయ రచయిత క్రిస్ మార్టిన్ జననం.

హైదరాబాదులోని సరోజిని నాయుడు గారి నివాస గృహం. ప్రస్తుతం దాని పేరు గోల్డెన్ త్రెషోల్డ్ సరోజినీ నాయుడు (ఫిబ్రవరి 13, 1879 – మార్చి 2, 1949) భారత కోకిల (నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా ప్రసిద్ధి చెందిన ఈమె స్వాతంత్ర్య సమరయోధురాలు మరియు కవయిత్రి. సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకి తొలి మహిళా అధ్యక్షురాలు మరియు స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా. ఈ దేశం బానిస తనం నుంచీ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది నాది, నేను అన్న భావంతో అఖిల భారత ప్రజానీకం స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించాలన్నదే వారి మహత్తర ఆశయం. అటువంటి పూజనీయులైన పురుషులే కాక, భారత మహిళలు ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీర మహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు. సరోజిని నాయుడు మంచి రచయిత్రి. పద్య రచయిత. ఈమె క్రీ.శ. 1879 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 13 వ తేదీన హైదరాబాద్లో జన్మించారు. వీరిది బెంగాలీ బ్రాహ్మణ కుటుంబం. ఈమె తండ్రి డా. అఘోరనాథ్ చటోపద్యాయా, తల్లి శ్రీమతి వరద సుందరి. అఘోరనాథ్ చటోపాధ్యాయగారు హైదరాబాదు కాలేజికి, (అనగా నేటి నిజాం కాలేజీ) మొట్టమొదటి ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసారు. తల్లి వరదాదేవి చక్కని రచయిత్రి.

శ్రీవేంకటేశ్వర వైభవము

అఖిల జగన్నిర్మాణ చతురుడై శ్రీ శేషాద్రి యందు వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధానములో శ్రీ రుక్మిణీతాయార్లతో సాక్షాత్కరించుచున్న శ్రీకృష్ణస్వామివారికి ప్రతి రోహిణీ నక్షత్రమునందును ఉత్సవము జరుగును. రోహిణి నక్షత్రమందు స్వామివారికి ప్రాత:కాలారాధనము, మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన తరువాత శ్రీకృష్ణస్వామివారు శ్రీ రుక్మిణీతాయార్ల వారితోసహా తిరుచ్చిలో వేంచేయుదురు. వెంటనే విశేషములగు కౌశేయాది వస్త్రములతోను రత్నాభరణములతోను ఘ్రాణతర్పణమగు పరిమళములచే పూరితములగు పుష్పమాలికలచేతను శ్రీకృష్ణస్వామివారికి శ్రీరుక్మిణీ అమ్మవారికి అలంకారము జరుగును. కర్పూరహారతి జరుగును. వెంటనే చతుర్వీధుల ఉత్సవమునకు బయలుదేరుదురు. మంగళ వాద్యములతోను, పరివారములతోను, శ్వేతచ్ఛత్రములతోను, వేదవేత్తల వేదపారాయణముతోను, దివ్య ప్రబంధవేత్తల దివ్యప్రబంధపారాయణములతోను హస్త్యశ్వాది చతురంగములతోను యాత్రిక భక్త బృందములతోను చతుర్వీధులు ఉత్సవము పూర్తి అయి శ్రీ శ్రీ స్వామివార్ల యొక్క బంగారు వాకిలి ముందు ఆస్థానమండపంలో వేంచేయుదురు. అచ్చట శ్రీ కృష్ణస్వామివారికి శ్రీ రుక్మిణీతాయార్లకు ఆరాధనము ప్రసాద నివేదనము జరిగి కర్పూరహారతి జరుగును. వెంటనే జియ్యంగారువారికి సర్కారువారికి బహుమానము జరిగి ఆస్థాన బహుమానపూర్వకముగా గోష్టికి చందనతాంబూల ప్రసాద వినియోగము జరుగును. శ్రీకృష్ణస్వామివారు, శ్రీ రుక్మిణీతాయార్లు లోపలికి వేంచేయుదురు.

అఖిల భువన నియన్తయై దయాసాగరుడైన, శ్రీవైకుంఠాద్రియని ప్రఖ్యాతిగాంచిన పర్వతరాజమగు తిరుమలయందు అర్చావతారమున వేంచేసియున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి సన్నిధానమున యతిరాజగు శ్రీ భాష్యకార్లవారికి ఆర్ద్రానక్షత్ర దినోత్సవము జరుగును.

ఈ దినమున శ్రీస్వామివారికి మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన పిమ్మట శ్రీ మలయప్పస్వామివారు రంగమండపమునకు వేంచేసెదరు. అచ్చట ఆర్జితములగు ఉత్సవములు పూర్తి అయిన తరువాత ఆర్ద్రానక్షత్రోత్సవమునకై

రోహిణీ నక్షత్ర ఉత్సవము



తిరుచ్చినధిష్ఠించి మహాద్వారమువద్దకు వేంచేసెదరు. శ్రీ భాష్యకారులవారు మరియొక తిరుచ్చిలో వేంచేసి శ్రీ స్వామివారికి ఎదురుగావచ్చెదరు. అప్పుడు శ్రీవారికి హారతి జరిగి శేషహారతి పుష్పసరము శఠారి మర్యాదలు శ్రీభాష్యకారులవారికి జరుగును. తరువాత శ్రీ స్వామివారున్నూ శ్రీవారికి ఎదురుగా శ్రీభాష్యకారుల వారున్నూ తిరువీథిలలో ఉత్సవమును వేంచేయుదురు. ఉత్సవములో గుర్రాలపాగా వద్ద నుంచి దివ్యప్రబంధ పారాయణము జరుగుచుండును. తిరువీధుల ఉత్సవము పూర్తి అయి ఇహల్ గోష్టికి శఠారి సాయంచెదరు. పిమ్మట శ్రీవారు విమాన ప్రదక్షిణముగా శ్రీభాష్యకారులవారి ఆలయముఖ మంటపమునకు వేంచేసెదరు. శ్రీభాష్యకారులవారు వారి సన్నిధిలోనికి వేంచేసెదరు. అనంతరము శ్రీవారికి నివేదనము అయి హారతి జరుగును. ఆ శేషహారతి శఠారి శ్రీభాష్యకారులవారికి మర్యాద జరుగును. తరువాత శ్రీస్వామివారికి నివేదింపబడిన ప్రసాదములు స్థానబహుమాన పూర్వకముగా గోష్టికి భక్తజనులకు వినియోగము చేయబడును. అనంతరము శ్రీస్వామివారు శ్రీవారి సన్నిధానమున స్వస్థానమునకు వేంచేసెదరు.

అఖిల భూతరక్షాపరాయణులై (తిరుమల) వేంకటగిరియందు వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి సన్నిధానములో శ్రీసీతా లక్ష్మణులతో సాక్షాత్కరించుచున్న శ్రీరామచంద్రస్వామివారికి ప్రతి పునర్వసు నక్షత్రమునందును ఉత్సవము జరుగును.

ఆ పునర్వసు నక్షత్రదినమునందు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ప్రాత:కాలారాధనము, మాధ్యాహ్నికారాధనము పూర్తి అయిన పిదప శ్రీ సీతారామలక్ష్మణ పెరుమాళ్లను బంగారు తిరుచ్చియందు వేంచేయింతురు. వారలకు పట్టు వస్త్రములచేతను, తిరువాభవరణములచేతను, చక్కగా అలంకారము జరుగును. శ్రీరామభక్తాగ్రేసరుడగు శ్రీ ఆంజనేయస్వామివారికి వేరొక తిరుచ్చియందు వేంచేపుచేసి వస్త్రాభరణ పుష్పమాలికలచే నలంకారము జరుగును. పిమ్మట శ్రీస్వామివార్లకు హారతి జరుగును.

వెంటనే ఆనందనిలయ విమాన ప్రదిక్షిణముగా తిరువీధులు ఉత్స వమునకు శ్రీస్వామివార్లు వేంచేయుదురు. సకలపరివార ములతోను సకల వాద్యములతోను భక్త బృందములతోను వేదపాఠకులతోను, దివ్యప్రబంధపాఠకులతోను క్రమముగా మహాప్రదక్షిణముగా ఉత్సవముతో శ్రీవారి సన్నిధికి వేంచే యుదురు. అచ్చట శ్రీస్వామివార్లకు ఆరాధనము ప్రసాద నివేదనము జరిగి హారతి జరుగును. పిమ్మట పుష్పసరము, శేష హారతి శ్రీ ఆంజనేయ స్వామివారికి జరుగును.

కోరమండల్ గేటు వద్ద ఏఐటీయూసీ ఆందోళన

మల్కాపురం, న్యూస్‌లీడర్: పారిశ్రామిక ప్రాంతం కోరమాండల్ గేటు వద్ద ఏఐటీయూసీ కన్వీనర్ గుడాల రాంబాబు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేశారు. గురువారం చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వెంటనే ఒప్పదం వేతనం పెంచాలి డిమాండు చేశారు. లేని పక్షము ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, శంకర్, కోరమండల్ కార్మికులు పాల్గొన్నారు.



పాఠశాలలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త కె. వీరభద్రరావు

అనకాపల్లిరూరల్, న్యూస్‌లీడర్: విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్స్ దోహదపడతాయని రిటైర్డు శాస్త్రవేత్త కె. వీరభద్రరావు అన్నారు. స్థానిక దాసరిగెడ్డ రోడ్డులో గల రవీంద్రభారతి స్కూల్‌లో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి సైన్స్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రదర్శనలో రాకెట్, నేవీ షిప్, నీటి వేడి చేయడం వంటివి ప్రధాన ఆకర్షణీయంగా నిలిచాయి. విద్యార్థులు కనబరిచిన ప్రతిభను చూసి ఆయన ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ సాగర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులకు సైన్స్ ఎక్స్‌పోలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ రవికుమార్, డీఐ మూర్తి, జోనల్ డీన్ వసంత, జోనల్ డీఐ వెంకటేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాధరి పబ్లిక్ స్కూల్ ...

సైన్స్ ఫేర్ వంటి ప్రదర్శనలవల్ల విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాధాన్యత తెలుస్తుందని మండల విద్యాశాఖాధికారి దివాకర్ తెలిపారు. విద్యాధరి పబ్లిక్ స్కూల్ నందు జాతీయ సైన్స్ దేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రదర్శనలవల్ల విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో 210 వివిధ రకాల ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. వీటిలో ముఖ్యంగా హైడ్రాలిక్ లిఫ్ట్, పవర్ నెట్ పవర్, గ్లోబలైజేషన్ తదితర ప్రాజెక్టులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ కరస్పాండెంట్ వై.శివరామకృష్ణ, వై.మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

గవరపాలెం హైస్కూల్‌లో...

డాక్టర్ సీవీ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును పురస్కరించుకొని గవరపాలెం జీవీఎంసీ హైస్కూల్‌లో గురువారం సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో అనకాపల్లి జీవీఎంసీ పాఠశాలలైన గాంధీనగరం, గవరపాలెం గర్ల్స్ హైస్కూల్, టౌన్ గర్ల్స్ హైస్కూల్, గవరపాలెం హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల ప్రాజెక్టులను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఎ.సూర్యనారాయణ, బ్రహ్మానందం, సైన్స్ ఉపాధ్యాయులు కె.రాము, జీవీ రామకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు కేఎస్‌వీ సత్యనారాయణ, కాండ్రేగుల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గవరపాలెం జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థులు తయారుచేసి ప్రాజెక్టులు

తుమ్మపాలలో..

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మండలంలోని దిబ్బపాలెం జడ్పీ హైచ్ స్కూల్‌లో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు తమ సృజనాత్మకతో నేడు సమకాలిన అంశాలను దృష్టిలో ఉంచుకొని వివిధ రకాల నమూనాలు తయారుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెమిస్ట్రీ హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్ రిటైర్డు కె. రామ్మోహన్‌రావు హాజరై విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించారు. విజ్ఞానశాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశంలో ఉన్న అభివృద్ధిని విద్యార్థులకు వివరించారు. స్కూల్ హెచ్‌ఎం ఎస్.కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్, సైన్స్ ఉపాధ్యాయురాలు టి.వి. లక్ష్మి, వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామివారి కళ్యాణ మహోత్సవం



అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: స్థానిక దేమునిగుమ్మంలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం గరు డోత్సవ వాహన సేవ కార్యక్రమం నిర్వహించనున్నామని ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్య నిర్వహణాధికారి టిఎస్ఎస్ శర్మ తెలి పారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్పీ జె.పాపారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఘనంగా దుర్గాదేవి అమ్మవారి కుంభాభిషేకం



మల్కాపురం, న్యూస్ లీడర్: మల్కాపురం పారిశ్రామిక ప్రాంతం ఉన్న శ్రీ చింతామణి ఆలయం లో గురువారం ప్రధాన అర్చకుడు ఉమాశంకర్ అధ్వర్యం శ్రీశ్రీశ్రీ దుర్గదేవి అమ్మవారికి మహా కుంబాభిషేకం నిర్వహించారు. ఈ కుంబాభిషేకం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 49 వార్డు అధ్యకుడు మజ్జి సోమేశ్, గుప్త దంపతులు, అధిక సంఖ్యతో భక్తులు పాల్గున్ని అమ్మవారి తీర్ధ ప్రసాదాల సీకర్వించారు.

శ్రీ భోగలింగేశ్వరస్వామి కళ్యాణం



భోగలింగేశ్వర స్వామిని రథంపై ఊరేగిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: స్థానిక కోటవీధిలో వెలసిన శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీ భోగలింగేశ్వరస్వామి కల్యాణం సందర్భంగా గురువారం స్వామివారిని పట్టణ పురవీధుల గుండా రథంపై ఊరేగించారు. దేవాలయం నుంచి బయలుదేరిన ఈ రథం గవరపాలెం, మెయిన్‌రోడ్డు గుండా పయనించి తిరిగి ఆలయానికి చేరుతుంది. వేదపండితుల అధ్వర్యంలో స్వామివారికి సాయంత్రం కల్యాణ మహోత్సవం అత్యంత కన్నుల పండువగా వివాహం జరుగుతుందని ఆలయ చైర్మన్ మళ్ల సత్యనారాయణ, ఈవో పీఎల్ఎన్ రాజు తెలిపారు. ప్రతి ఏడాది వలే ఈ ఏడాది కూడా ఘనంగా స్వామివారి అమ్మవార్ల వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాయంత్రం అమ్మవారికి సారె ఊరేగింపు కూడా నిర్వహించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పేరూరి చిన్నిస్వామి, ధర్మకర్తలు దొడ్డి జగదీశ్వరరావు, కర్రి మల్లేశ్వరరావు, కొణతాల తులసీ, పీలా పూర్ణచంద్రరావు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అందం.. అభినయం.. ఆమె ఆభరణాలు



గోపాలపట్నం, న్యూస్‌లీడర్: భారతీయ వెండి తెరపై తనదైన ముద్ర వేసు కొని, అతిలోక సుందరిగా ప్రసిద్ధి గాంచిన ప్రముఖ సినీనటి శ్రీదేవి అకాలమృతి అందరిని శోక సంద్రంలో ముంచేసిందని గోపాలపట్నం కళా సేవా పీఠం అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. గోపాలపట్నంలో కళాపీఠంలో గురువారం శ్రీదేవి మృతికి సంతాప సభ నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె వెండితెరపై పోషించిన భిన్నమైన పాత్రలన్నీ చిరస్మరణీయాలే అని అన్నారు. అసమాన అభినయ ప్రతిభతో శ్రీదేవి భారత ప్రేక్షకలోకం అభిమానాన్ని చురగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రూపేటి గంగునాయుడు, ఉపాధ్యక్షులు మిద్దె అప్పారావు, ప్రధాన కార్యదర్శి గొరకల రామదాసు, కోశాధికారి చందు సుబ్బారావు, సహాయ కార్యదర్శి దొడ్డి బావన్, ఆర్గనైజర్ అండిబోయిన శ్రీనివాస్, పీఠం సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సముచిత వాటా కేటాయించాలి

సీపీఎం, సీపీఐ నాయకులు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: జాతీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో ఈ నెల మూడున అనకాపల్లిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామని సీపీఎం, సీపీఐ నాయకులు ఎ.బాలకృష్ణ, పెంటకోట జగన్నాథం వైఎన్. భద్రం, కోన లక్ష్మణ తదితరులు గురువారం తెలిపారు. స్థానిక కె.గోవిందరావు భవన్‌లో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో సముచిత వాటా కేటాయించాలని జాతీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు, వృత్తిదార్ల సమస్యల పరిష్కారానికై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశానికి అనకాపల్లి వ్యవసాయదార్ల సంఘం నాయకులు దాడి వీరభద్రరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య ముఖ్యవక్తలుగా హాజరుకానున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు మళ్ల సత్యనారాయణ, ఏపీ రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, సీపీఎం నాయకులు పెంటకోట జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

2న ఘనంగా శ్రీ సంపత్ వినాయక ఆలయ వార్షికోత్సవం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: స్థానిక లక్ష్మీదేవిపేట పాత్రుడుకాలనీలో ఉన్న శ్రీ సంపత్ వినాయక ఆలయం పదవ వార్షికోత్సవ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం ఆరు గంటల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఉదయం ఆరు గంటలకు ప్రాతకాలార్చన, ఏడు గంటలకు మహాగణపతిపూజ, ఎనిమిది గంటలకు భగవత్ పుణ్యాహవచనంతో ఆలయ శుద్ధి, తొమ్మిది గంటలకు సకల దేవతా మండప ఆరాధన అఖండ దీపారాధన, పది గంటలకు పంచగ్రహ ప్రాసన లఘు వ్యాస పూర్వక పంచామృత సహిత నవరస అభిషేకం, 11 గంటలకు లక్ష్మీగణపతి హోమం జరగనున్నదన్నారు. అలాగే ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు గంటలకు గొల్లప్రోలు వారిచే భజనా కార్యక్రమం, సాయంత్రం ఐదు గంటలకు సహస్రగరిక వేరుతో పూజా కార్యక్రమం జరగనున్నదన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు అన్నసమారాధన నిర్వహించనున్నామని అధికసంఖ్యలో భక్తులు హాజరుకావాలని ఆలయ కమిటీ కోరింది.

నిరంతర జీవన ప్రక్రియలో సైన్స్ ఒక భాగం

డైట్‌లో సైన్స్ డే వేడుకలు



మాట్లాడుతున్న విశ్వనాథ్

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: నిరంతర జీవన ప్రక్రియలో సైన్స్ ఒక భాగమని ఏయూ జియాలజీ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ కె. విశ్వనాథ్ అన్నారు. స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ శాస్త్రవేత్త, నోబుల్ పురస్కార గ్రహీత డాక్టర్ చంద్రశేఖర్ వెంకటరామన్ జయంతిని పురస్కరించుకొని బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటిక్ విభాగం, విశాఖపట్నం అటీవర్స్ సంయుక్తంగా సైన్స్ దేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏయూ జియాలజీ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ కె. విశ్వనాథ్ మాట్లాడుతూ సైన్స్ లేనిదే జీవితం లేదన్నారు. భౌతికశాస్త్రంలోని మూల సూత్రాలను వివరిస్తూ, విశదీకరిస్తూ ప్రత్యేక శాస్త్రవేత్త డాక్టర్ సీ.వీ. రామన్ జెన్మత్యాన్ని అనువర్ణ పటాల మీద ఆయన చేసిన పరిశోధనలను అత్యంత సరళమైన పద్ధతిలో వివరించారు. తన ఆలోచనలను ఇంజనీరింగ్ విద్యార్థులతో పంచుకున్నారు. జేసీఐ చాప్టర్ అధ్యక్షుడు పి.గణేష్ రాజేశ్వరరావు వివిధ రౌండ్‌లలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక తీరుకు పదును పెట్టారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శన నమూనాలు, ఈవీఎం, హైడ్రాలిక్ లిఫ్ట్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీతలమీరన్, జోత్స్న కటారి, డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. ప్రభాకర్‌రావు, డాక్టర్ నాగేశ్వరరావు, పీవీ మురళీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జీవియంసి బిల్ కలెక్టర్ మృతి..

అసిస్టెంట్‌కు తీవ్రగాయాలు



గాజువాక, న్యూస్ లీడర్: జీవియంసి జోన్-5లో బిల్‌కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సిద్ధాంతి శివగణేష్, బుధవారం శ్రీనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాధంలో అక్కడి కక్కడే మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. జీవియంసి పరిధిలో గల 53,54 వార్డులకు బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బుధవారం రోజువారీ కార్యక్రమంలో భాగంగా విధులు పూర్తి చేసుకొని మురళీనగర్‌లో ఉన్న అతని నివాసానికి ద్విచక్రవాహానంపై వెలుతున్నారు. వాహానం వెనుక అతని అసిస్టెంట్ ఎర్రినాయుడు ఉన్నారు. శ్రీనగర్ బ్రిడ్జిమీదకు వచ్చేసరికి వెనుకనుండి వేగంగా వస్తున్న లారీ ద్విచక్రవాహానంపై ఉన్న వీరిద్దరినీ బలంగా ఢీకొట్టడంతో వాహానం పై వెలుతున్న సిద్ధాంతి శివగణేష్ తల నుజ్జు నుజ్జు కావడంతో అక్కడి కక్కడే మృతిచెందగా అతని అసిస్టెంట్ ఎర్రినాయుడికి కాళ్ళు, చేతులు విరిగిపోవడంతో అతన్ని గాజువాకలో ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై గాజువాక పోలీసులు కేసునమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీకి ప్రత్యేక హొదా ప్రకటించాలి

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా ఇచ్చే వరకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వైసీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అన్నారు. పార్టీ పిలుపు మేరకు గురువారం ప్రత్యేక హొదాను కోరుతూ విశాఖ కలక్టరేట్‌కు జానీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. వైసీపీ రాష్ట్ర నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందపాటి జానకి రామరాజు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా ఇస్తామని ప్రజలను మోసగించిందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఏపీకి ప్రత్యేక హొదా, విశాఖకు రైల్వేజోన్ ఇచ్చే వరకు వైసీపీ అధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని జానీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మళ్ల బుల్లిబాబు, కుండల రామకృష్ణ, గైపూరి రాజు, సూరిశెట్టి రమణఅప్పారావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, ఏడువాకల నారాయణరావు, కొల్లి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



జానీ అధ్వర్యంలో ర్యాలీగా వెళ్తున్న దృశ్యం

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: వివేకానంద ఛారిటబుల్ ట్రస్టు, రోటరీక్లబ్ అధ్వర్యంలో జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతులను పరీక్షలు డాక్టర్ విష్ణుమూర్తి నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. 200 మంది విద్యార్థులను వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆయన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదిరెడ్డి సూర్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయుడు కెఎస్‌వి సత్యనారాయణ, కాండ్రేగుల దుర్గాప్రసాద్, ఎ.నాగేశ్వరరావు, రమాకాంత్, శివరామకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విష్ణుమూర్తి

66వ వార్డులో హౌసింగ్ అధికారులు లీలలు



కోట్లాది రూపాయల భూమి కబ్జా

గోపాలపట్నం, న్యూస్‌లీడర్: గ్రేటర్ విశాఖ 66వ వార్డులో ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనా కోట్లాది రూపాయల భూములు అన్యక్రాంతమైనా రెవెన్యూ, జీవీఎంసీ అధికారులకు చీమకుట్టినట్టైనా లేకపోవడం ఇక్కడ స్థానికులు విడ్డూరంగా చెప్పుకుంటున్నారు. సర్వేనెంబర్ 76లో 3.50 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమి ఉంది. దాన్ని కొంతమంది 2014లో ఆక్రమించే ప్రయత్నం చేస్తే స్థానిక నేతలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు రంగప్రవేశం చేసి అక్రమదారులను వెళ్లగొట్టి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఇప్పుడు అక్రమదారులు కొత్త అంశానికి తెరతీశారు. లేని ఇల్లు ఉన్నట్లుగా నిరూపంచారు. దానికి అధికారపార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, హౌసింగ్ అధికారులు కుమ్మక్కయ్యి హౌసింగ్ స్కీమ్‌లు సెలక్షన్ చేశారు. లేని ఇల్లకు సబ్సీడీ రుణాలు కూడా అందజేస్తున్నారు. హౌసింగ్ అధికారుల లీలలకు నాయకులు తొడై 12 కోట్ల భూమికి ఎసరు పెట్టారు. ప్రభుత్వ స్థలాన్ని రక్షించాల్సిన అధికారులు పెడదోవ పట్టారు. అయితే స్థానిక సంఘ నేతలు నందవరపు సోములు, మెజ్జాడ విమల సంఘ సభ్యులతో కలసి మరలా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకవసరమైన భవన నిర్మాణాలు చేపట్టమని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని అందుకే ఉద్యమం చేపడుతున్నామన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
శుక్రవారం 2-3-2018

'దిశ' పై కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు సమీక్ష

విజయనగరం,న్యూస్‌లీడర్ : కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులతో జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ కేంద్ర పథకాల అమలు తీరుసు పరిశీలించి, పర్యవేక్షించేందుకు ఏర్పాటైన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం గురు వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరగనుంది. కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అధ్యక్షతన జరగనున్న ఈసమావేశంలో జిల్లాకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్, జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల చైర్‌పర్సన్‌లు, కేంద్ర పథకాలు అమలుచేసే జిల్లా అధికారులు పాల్గొంటున్నారు

శాస్త్రీయ దృక్పథాలు ప్రగతికి సోపానాలు

ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శాస్త్రీయ దృక్పథాలతో సాగడం ప్రగతికి సోపానంగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం వద్ద నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానం దేశంలో పెంపొందించడానికి నిరంతరం కృషిజరుగుతోందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ఎంతో దూరదృష్టిరో స్థాపించి లక్షలాదిమంది మేధావులను దేశానికి అందించిందన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రారంభం నుంచి విశిష్ట కోర్సులను నిర్వహిస్తోందన్నారు. నోబెల్ బహుమతి సాధించిన సర్ సి.వి రామన్ ఆంధ్రవిశ్వవిద్యాలయం విశిష్ట ఆచార్యునిగా సేవలందించారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సి.వి రామన్‌కు మంచి అనుబంధం కలిగి ఉన్నారన్నారు. అనంతరం ఏయూ జియోఫిజిక్స్, భౌతిక శాస్త్ర విభాగాలలోని సి.వి రామన్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, అకడమిక్ డీన్ కె.నిరంజన్, విద్యార్థి వ్యవహారాల డీన్ జి.సుధాకర్, ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న వీసీ ఆచార్య నాగేశ్వరరావు

భాష్యంలో స్కూల్లో



ప్రదర్శనను తిలకిస్తున్న ఎస్‌ఐ. మురళి

ద్వారకానగర్ భాష్యం బ్రాంచిలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు శాస్త్ర సాంకేతిక విషయాలకు సంబంధించిన వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీవీరామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గురించి మనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ.మురళి, పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనను తిలకించి వారిని అభినందించారు.

సర్ సి.వి.రామన్‌కు ఘన నివాళులు



సైన్సు సదస్సులో మాట్లాడుతున్న షారోన్‌రాజు

ఆంధ్రాయూనివర్శిటీ ఐఏఎస్ఈలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ టి.షారోన్ రాజు, అసోసియేట్ డీన్, స్టూడెంట్ ఎఫైర్స్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టి.షారోన్ రాజు మాట్లాడుతు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయ శిక్షణా సంస్థల లో నిర్వహించడం తప్పనిసరి, రేపటి తరానికి బావిభారత పౌరులను తీర్చి దిద్దే ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సైన్స్ ప్రాధాన్యం గురించి విపులంగా తెలుసుకోవలసిన అవశ్యకత ఉన్నది. సర్ సి.వి.రామన్ గారికి అత్యున్నతమైన పురస్కారము నోబెల్ ప్రైజ్ పొందడం వారి పరిశోధనలు రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి తెలియజేయడం జరిగినది. అట్టి మహోనీయులైన శాస్త్రవేత్తల యొక్క ప్రతిభాపాటవాలను స్పూర్తిదా యకంగా తీసుకొని భవిష్యత్‌లో అనేక మంది విద్యార్థిని విద్యార్థులను యువ శాస్త్రవేత్త లుగా ప్రోత్సహించాల్సిన భాద్యతను గుర్తుచేసారు. ఈ కార్యక్ర మంలో ఆచార్య ఆర్. శివప్రసాద్, డాక్టర్ మదన్‌మోహన్, డాక్టర్ నగరాజకు మారి, డాక్టర్ తిరుమలాంబ, డాక్టర్ విద్యావతి, డాక్టర్ శ్రీదేవీ, డాక్టర్ ప్రసన్నకుమారి మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు.

హింస లేని సమాజం కోసం పోరాడాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్‌ఐసీ వర్కింగ్ ఉమెన్ కో ఆర్డినేషన్ కమిటీ సదస్సు నిర్వహించింది ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఇంటి పనులకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమాలు, ఆర్థికంగా సంపాదన కూడా చేస్తు పురుషునితో పాటు సమానమైన శక్తి కలిగివున్న స్త్రీని సాంప్రదాయం పేరుతో వారి హక్కులను అణచివేయడంతగదన్నారు. స్త్రీలపై లైంగిక వ్యాపారాన్ని అరికట్టడం, హింసలేని సమాజం కోసం పోరాడదానికి మీడియా కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.స్త్రీ కూడా సమాజంలో, పిల్లల పెంపకంలో ఒక ప్రత్యేక పాత్ర పోషిస్తున్న నేపధ్యంలో ఒక మంచి ఆర్థిక వికాసం ఉన్న మహిళలుగా ఎల్‌ఐసీ మహిళలుగా సోషల్ మీడియాలో తన వంతుకృషి చేయాలని రమాదేవి ప్రోత్సహించారు, ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసీ వర్కింగ్ ఉమెన్ ప్రెసిడెంట్ కామేశ్వరి, చైతన్య, రమణాచలం, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

విజ్జీ స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలనకు శాయ్ బృందం

విజయనగరం, న్యూస్‌లీడర్ జిల్లా కేంద్రంలో క్రీడా అకాడమీ ఏర్పాటుకు మార్గం సుగమమయ్యింది. విజ్జీ స్టేడియంలో పలు క్రీడాంశాలకు సంబంధించి మౌలిక వసతులు ఉన్న దృష్ట్యా ఇక్కడ క్రీడా అకాడమీ ఏర్పాటుకోసం రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిపాదించింది. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన సంస్థ ఎం.డి. బంగార్రాజు ఇదే విషయమై ఇక్కడి అధికారులతో చర్చించి వెళ్లారు. అనంతరం ఇదే అంశంపై పరిశీలనకు భారత క్రీడా ప్రాధికార సంస్థ(శాయ్) బృందం విజ్జీ స్టేడియంను బుధవారం పరిశీలించింది. శాయ్‌కు చెందిన బెంగళూరు ప్రాంతీయ కేంద్రంలోని సహాయ సంచాలకులు బసవరాజ్ నేతృత్వంలో వాలీబాల్ కోచ్ సత్యనారాయణ, శాప్ డి.ఇ. స్వామి తదితరులు విజ్జీ స్టేడియంలోని క్రీడా వసతులను పరిశీలించారు. ఇక్కడ శిక్షణ పొందే క్రీడాకారులకు తగిన వసతి సదుపాయాలు కల్పించడం కూడా ముఖ్యమని, అందువల్ల వారికి తగిన వసతి, నీటిసరఫరా, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు ఉన్నదీ లేనిదీ పరిశీలిస్తున్నట్లు శాయ్ అధికారి బసవరాజ్ చెప్పారు. ఈ ప్రాంతంలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడల్లో అధికంగా ఆసక్తి చూపుతున్నందు ఈ క్రీడాంశాల్లోనే అకాడమీ ఏర్పాటయ్యే అవకాశం వుందన్నారు. క్రీడాకారుల కోసం తాత్కాలికంగా విజ్జీ స్టేడియంకు సమీపంలోని మహర్షి వేదవిద్య పాఠశాల భవనాన్ని కూడా ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శాప్ డి.ఇ. స్వామి మాట్లాడుతూ క్రీడా అకాడమీల ఏర్పాటుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు ఇప్పటికే మంజూరు చేసిందన్నారు. ప్రస్తుతం ఇది టెండర్ల దశలో వుందన్నారు. విజ్జీ స్టేడియంలో శాప్ నుండి విడుదలైన రూ.2 కోట్ల నిధులతో క్యాంటీన్, బట్టలు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు, నిర్మాణం జరుగుతున్నాయని, స్టేడియంను చదును చేసే కార్యక్రమం పూర్తయ్యిందన్నారు. విశాఖ జిల్లా కొమ్మాదిలో కూడా ఇదే తరహాలో క్రీడా అకాడమీ ఏర్పాటు కానుందన్నారు. విజ్జీ స్టేడియంలో యోగ శిక్షణ కేంద్రం పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎన్.సూర్యారావు శాప్, శాయ్ అధికారులకు మైదానాలు, ఇక్కడ వున్న వసతులపై వివరించారు.



రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీ సత్యన్నారాయణ స్వామి దేవాలయానికి రక్షణ గోడ నిర్మాణం పొడగించడానికి, అలాగే సిమెంట్ కాంక్రీట్ రోడ్డు నిర్మాణాలనకు రూ. 7 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధికి మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేసారు

జగన్ విద్యార్థులకు అండగా వుంటారు



కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్ సీపీ ఎస్‌యూ నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహనరెడ్డి ప్రజలలో ఉన్న సమస్యలను తెలుసుకొనుటకు ప్రారంభించిన ప్రజాసంకల్పయాత్ర వంద రోజులకు చేరుకున్న సందర్భంగా వైఎస్సార్ స్టూడెంట్ యూనియన్ అధ్వర్యంలో ఆంధ్రయూనివర్శిటీ వైఎస్సార్ విగ్రహం వద్ద ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ప్రేమానందం కేక్ కట్ చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ నేత జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థులకు అండగా వుంటారని ఆయన చెప్పారు ఈకార్యక్రమంలో వైఎస్సార్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు, టి.సురేష్‌కుమార్, ఎం.సురేష్, యువజన విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి చంద్రశేఖర్, కళ్యాణ్, సతీష్, జి.నాని, సాయికృష్ణ, జీవన్, చాణక్య, సువర్ణరాజు, ప్రసాదరెడ్డి, చినబాబు, కాంతికిరణ్, మణి, బాలాజీ, ప్రొ.సీనియర్ నాయకులు కోటిరెడ్డి, బాబా, గౌస్ పాల్గొన్నారు

జయేంద్ర సరస్వతికి గాయత్రి సంతాపం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గాయత్రి విద్యాపరిషత్ యాజమాన్యం అధ్వర్యంలో కంచికామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి మహాస్వామి మహాఐక్యం పొందిన సందర్భంగా వారి ఆధ్యాత్మిక ప్రవచానలను గుర్తు చేసుకుంటు మహాస్వామికి తమ సంతాపం ప్రకటించారు. ఈకార్య క్రమంలో సంస్థ అధ్యక్షులు ఎ.ఎస్.ఎన్.ప్రసాద్, కార్యదర్శి పి.సోమరాజు, ఉపాధ్యక్షుడు డి.దక్షిణామూర్తి, కళాశాల యాజమాన్యం సభ్యులు పి.రాజగ ణపతి, పి.వి.శర్మ, డీవీఎస్.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగర కాంగ్రెస్ సోషల్ మీడియా బలోపేతానికి కృషి చేస్తామని నగర కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కె గోపాల్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో సోషల్ మీడియా కన్వీనర్ గోపాల్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గాల ఇన్‌చార్జీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ నాయకత్వంలో పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు సూచనలతో రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ డాక్టర్ సతీష్‌కుమార్ నగరంలో ఏడు నియోజకవర్గాలకు సోషల్ మీడియా ఇన్‌చార్జీలను నియమించడం జరిగిందని చెప్పారు. నియోజవర్గాల ఇన్‌చార్జీలు బూతు స్థాయి నుండి సోషల్ మీడియా సభ్యులను ఎంపిక చేసి వారి ద్వారా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లుగా యర్రంశెట్టి శ్రీనివాసరావు (ఉత్తర), కండిపల్లి సతీష్‌కుమార్(దక్షిణ), బండి వెంకట నరేష్‌బాబు(తూర్పు), కన్ని మాధవరావు(పెందుర్తి), కదిరి జగన్(భీమిలి), నడుపూరి వెంకటరమణ (పశ్చిమ) నియమించారు.

గుర్లగెడ్డ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

మెంటాడ,న్యూస్‌లీడర్ : మండల కేంద్రానికి 6 కిలోమీటర్ల దూరంలో విశాఖ జిల్లా అనంతగిరి మండలం రొంపిల్లి గ్రామం ప్రక్కన 6 కోట్ల రూపాయల వ్యయంతో గుర్ల గెడ్డ ప్రాజెక్టు పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేసారని, మెయిన్ కట్టను పడమర దిశ అడవి వరకు పొడిగించలేదని, 80 లక్షల వ్యయంతో నిర్మించిన ఫోర్‌షార్ బండ కొండవరకు పొడిగించని కారణంగా ఖాళీగా ఉన్న మార్గం వరకు లాగడం వలన రిజర్వాయర్‌లో నిల్వయుండాల్సిన నీరు వృథాగా చంపావతి నదిలోకి పోతుంది. తవ్విన కుడి, ఎడమ కాలువలు పూడికపోయి. కట్టిన పిల్లర్లు అక్విడెక్టులు కూలిపోతున్నాయని, ఫారెస్టుభూములు వివాదం సద్దుమణిగినా ప్రాజెక్టు పూర్తికాలేదని ఈ బడ్జెట్‌లో పూర్తిచేయడం కొరకు నిధులు కేటాయించాలని జ లవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకి మండల ఉపాధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లె ముసలినాయుడు, వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆంధ్ర ప్రాజెక్టు కుడికాలువకు అనుబంధంగా నిర్మించిన 9ఆర్‌కాలువ అసంపూర్తిగా ఉందని, సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందడం లేదని, 1998 సంవత్సరంలో నిర్మించిన వీటికి నిధులు కేటాయించి పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేటట్లు చేయాలని కోరామని మంత్రి హామీ కూడా ఇచ్చారని పోరాట కమిటీ నాయకులు తెలిపారు. ఆయకట్టు పోరాట కమిటీ సభ్యులు రాకోటి రాములు, గిరిజన సంఘ నాయకులు టి.సోములు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మంత్రిని కలిసినట్లు తెలిపారు.

గృహ నిర్మాణాలకు భూమిపూజ


మెంటాడ, న్యూస్‌లీడర్ ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్లను నిర్మించుకొని తమ సొంతింటికల నెరవేర్చుకోవాలని ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి అన్నారు. మండలానికి 204 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయన్నారు. గుర్ల తమ్మిరా జుపేట, పెదమేడపల్లి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలకు ఎమ్మెల్సీ కె.ప్రతిభాభారతి మాజీ శాసనసభ్యులు ఆర్పీ భంజ్‌దేవ్ భూమిపూజలు నిర్వహించారు. జిటిపేట ఎస్సీ కాలనీలో మండలాధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అధ్వర్యంలో దళితతేజం కార్యక్రమం ఎస్సీ, మైనార్టీవర్గాలతో పాటు అందరికి ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. దళితుల అభ్యున్నతి కోసం ఈ కార్యక్రమం ప్రవేశపెట్టిందని, దళితులకు శాసనసభలో స్పీకర్, మంత్రి ప దవులు కూడా ఇచ్చిందన్నారు. ఏ సమస్య ఉన్న ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇద్దరు దళితులకు ఇళ్లు మంజూరైనాయని 50 సెంట్లు స్థలం ఉంది. దీనిలో వీరికి స్థలాలు ఇవ్వాలని డిటి అప్పారావును కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చలుమూరి అప్పలనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు గొర్లె ముసలినాయుడు, చల్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమిటీ చైర్మన్ గెద్ద అన్నవరం, గృహ నిర్మాణశాఖ డిఇ వాసుదేవరావు, ఎఇ ఆనందకుమార్, ఎంపిడిఓ గంటా వెంకటరావు, చొప్పదాపు కృష్ణ, గెద్ద ధనుంజయ, మాజీ సర్పంచ్‌లు రాయపిల్లి రవిశంకర్, గంజి కృష్ణ, బొబ్బిలి ఈశ్వరరావు, ఎపిఓ సన్యాసినాయుడు పలువురు నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భంజ్‌దేవ్

కుక్కల దాడిలో జింక మృతి

టెక్కలి, న్యూస్‌లీడర్ పాతపట్నం ఇందిరమ్మ కాలని సమీపంలో కుక్కల దాడిలో జింక మృతి చెందింది గతంలో కూడా పలుమార్లు కుక్కల దాడిలో వన్య ప్రాణులు చనిపోతున్న అటవీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవడంశోచనీయం.ఇప్పటికైనా అధికారు లు స్పందించి వన్య ప్రాణులను రక్షిం చలని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.



శ్రీకోదండరామాలయ నిర్మాణానికి భూమిపూజ

వేపాడ : మండలంలోని వీలుపర్తి శివారు చినదుంగాడ గిరిజన గ్రామంలో సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో శ్రీ కోదండరామ దేవాలయం నిర్మాణానికి భూమిపూజ జరిగింది. గ్రామ సర్పంచ్ కొప్పల పరిదేశమ్మ పర్యవేక్షణలో కొప్పల అప్పారావు, లక్ష్మి దంపతులతో పాటు ఉగ్గిన ఈశ్వరరావు, కె.నరసింహమూర్తి, కె.సన్నిబాబు, రంధి చెల్లంనాయుడు మాస్టారు తదితరులు భూమిపూజలో పాల్గొని పూజలు నిర్వహించారు.

ఈనెల 5న ఢిల్లీలో గిరిదీక్ష

సీతంపేట న్యూస్‌లీడర్ : ఈనెల 5వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద గిరిదీక్ష సుచేపట్టనున్నట్లు గిరిజన ఐక్యవేదిక నాయకులు నిమ్మకకాంత రావు తెలిపారు .బుధవారం అడవి తల్లి విగ్రహం ముందు ఆదివాసీ సంఘాల గోడ పత్రికను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఎస్పీ పెంటయ్య మాట్లాడుతూ బోయ,వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి కుమార్ ,రామస్వామి ,పాలక కృష్ణారావు ,హెచ్ ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు

గిరిజన మ్యూజియంకు శంకుస్థాపన



సీతంపేట న్యూస్‌లీడర్. పాలకొండ ఎమ్మెల్యే ,ఐటిడిఏ పీవో శివశంకర్ గిరిజన మ్యూజియంకు శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆగస్టు 8 న ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాటికి పనులు పూర్తిచేయాలనిఅన్నారు.గిరిజనమ్యూజియంను7 విభాగాలుగా నిర్మించనున్నట్లు ఆయన చెప్పారు .ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి నారాయణ రావు పలువురు అధికారులు పాల్గొన్నారు .

అంకిత భావంతో పనిచేయాలి : మంత్రి అచ్చెన్న



జాయినింగ్ ఆర్డర్స్ పత్రాలను అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ కష్టపడి పనిచేసి మీరు చేసే వృత్తికి న్యాయం చేస్తే అటు ప్రజలనుంచి, ఇటు అధికారులు నుంచి గుర్తింపు వస్తుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాలయంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకరాలు (ఆయా) పోస్టులను కొత్తగా అర్హత పొందిన వారికి జాయినింగ్ ఆర్డర్స్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగరాం-1 అంగన్వాడీ సెంటర్‌కు ఉంకిలి రెయ్యమ్మను, గంగు రమాదేవిని చిన్నబమ్మిడి -1కు, జర్జంగి -1కు తూలుగు విశాలక్ష్మిని, సంకరి రమను నారాయణవలస-1కు, రేగుపాడు-2కు నక్క సరస్వతికి జాయినింగ్ ఆర్డర్స్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీఓ అనురాధ, అంగన్వాడీ సూపర్‌వైజర్లు పద్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కృపారాణిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



టెక్కలి, న్యూస్‌లీడర్ కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కృపారాణి మాతృమూర్తి కౌసల్యమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులు డా.కృపారాణి, డా.రామ్మోహనరావులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ,రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మాజీమంత్రి కొండ్రు.మురళి,ద్రోణంరాజు. శ్రీనివాస్, బేహా రా. భాస్కరావు, గుత్తుల. శ్రీనివాసు,కొంప.గోవింద,రాజ్యలక్ష్మి, రాధ,మౌని కరెడ్డి, పి.ఆనంద్,టి.బి.జి.గుప్తా, కోట. మధు, టి.బలరాం, సింహాచలం, కిల్లి. మల్లన్న,మాధవరావు,తాతారావు,పంగ.రమేష్, పలువురు నేతలు పాల్గొన్నారు

కోళ్ల ఫారం, చేపల చెరువులను తొలగించాలి

మెంటాడ, న్యూస్‌లీడర్ : ఆంధ్ర ఆర్ అండ్ బి రోడ్డు పక్కన లక్ష్మిపురం సాకివలస గ్రామాలు జంక్షన్ వద్ద కోళ్లఫారం ఏర్పాటు చేసారని, ఈ కోళ్లఫారం వలన దోమలు, ఈగలు ఎక్కువై గ్రామాల ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అలాగే రాత్రిపూట, పగలు అన్న తేడా లేకుండా కుక్కలు కోళ్లఫారం వద్ద ఉండి బస్సు దిగి అటువైపుగా తమ గ్రామాలకు వెళ్తున్న వారిని కుక్కలు కాటువేస్తున్నాయని, భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన కోళ్లను తినడానికి వచ్చి ఇక్కడే మకాం వేస్తున్నాయంటున్నారు. కోళ్లఫారం గ్రామానికి చివరల్లో కిలోమీటరు దూరంలో ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయితే రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేయడంతో ఆయా గ్రామాల నుండి ప్రజలు ఈ జంక్షన్‌కు నడుచుకొని వచ్చి బస్సు, ఆటోలు ఎక్కాల్సి వస్తుంది. వాహనాల కోసం గంటల తరబడి ఉండాల్సిందే. ఈ దుర్వాసనకు ఉండలేకపోతున్నామంటున్నారు. ఈ కోళ్లఫారం నుంచి ఈగలు, దోమలు గ్రామాల్లోకి వచ్చి తినే ఆహారపదార్థాలను పాడుచేస్తున్నాయని, వీటిని తిన్న మేము నిత్యం అనారోగ్యం ప ఆలై ఆసుపత్రుల్లో చేరి ఆర్థికంగా క్షీణించిపోతున్నామంటున్నారు. కోళ్లఫారం ప్రక్కన సాగునీటి కాలువ ఉంది. దీని ప్రక్కనే అక్రమంగా తవ్విన చేపల చెరువు ఉంది. చనిపోయిన కోళ్లను కాలువలో వేయడంతో నీరు కలుషితమవుతోందని ఆయా గ్రామాల రైతులు, పిట్టాడ రైతులు తెలిపారు. అధికారులు కాసులకు ఆశపడి కోళ్లఫారాలు, చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు ఇస్తున్నారని, ప్రజలు ఆరోగ్యం కాపాడేందుకు వీటిని తొలగించాలని ఉన్నతాధికారులను కోరుతున్నాం

కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

లష్కరే ఉగ్రవాది హతం



శ్రీనగర్:
జమ్మకశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. బాందిపొరా జిల్లాలోని హాజిన్ ప్రాంతంలో గురువారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబాకు చెందిన ఓ ఉగ్రవాదిని భద్రతా సిబ్బంది మట్టుబెట్టారు. షాకుర్దీన్ గ్రామంలో ఉగ్రవాదులు సంచరి స్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఈ ఉదయం భద్రతా సిబ్బంది, జమ్మకశ్మీర్ పోలీసులు, సీఆర్పీఎఫ్ సంయుక్తంగా కార్డన్ సెర్చ్ చేపట్టారు. తనిఖీలు చేస్తుండగా ఓ ఇంట్లో దాగి ఉన్న ఉగ్రవాదులు భద్రతా సిబ్బందిపై కాల్పులు జరిపారు. దీంతో ఎదురు కాల్పులు జరిపిన సిబ్బంది ఓ ఉగ్రవాదిని హతమార్చారు. మృతిచెందిన ఉగ్రవాది లష్కరే తోయిబా ముఠాకు చెందినవాడని డైరెక్టర్ జనరల్ ఆఫ్ స్టేట్ పోలీస్ ఎస్పీ వేద్ తెలిపారు. రెండు రోజుల క్రితం ఇదే హాజిన్ ప్రాంతంలో పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉగ్రవాది మృతదేహాన్ని భద్రతాసిబ్బంది గుర్తించారు. సదరు ఉగ్రవాది గత సోమవారం బాందిపొరా జిల్లాలో చేపట్టిన ఎన్‌కౌంటర్‌లో గాయపడినట్లు భద్రతాసిబ్బంది తెలిపారు.

పదో తరగతి పాస్ మార్కుల సడలింపు

హైదరాబాద్ :
పదో తరగతి విద్యార్థులకు అంతిత పాస్ మార్కుల విషయంలో సిబిఎస్ఇ సడలింపు ఇచ్చింది. వచ్చే వారంలో బోర్డు పరీక్షలు రాయనున్న పదో తరగతి విద్యార్థులు థియరీలోనూ, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌లోనూ కలిపి మొత్తం 33 శాతం మార్కులు తెచ్చుకుంటే పాసైనట్లుగా ప్రకటిస్తారు. ఈ సడలింపు ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులకు మాత్రమే పరిమితమని సిబిఎస్ఇ స్పష్టం చేసింది. విద్యార్థులు బోర్డు పరీక్షలలో, ఇంటర్నల్ అసెస్‌మెంట్‌లలో విడివిడిగా 33 శాతం మార్కులు తెచ్చుకోవలసిన అవసరం లేదని సిబిఎస్ఇ పేర్కొంది.

నోబెల్ నామినేషన్‌కు ట్రంప్ పేరు



ఓస్లో:
నోబెల్ శాంతి బహుమతికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నామినేట్ అయ్యాడా? అందరికి తొలుస్తున్న ప్రశ్నకు నార్వేజియన్ నోబెల్ కమిటీ సమాధానం ఇచ్చింది. ట్రంప్‌కు సంబంధించి మోసపూరిత నామినేషన్ వచ్చినట్లు ఆ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది.
ట్రంప్‌కు సంబంధించి మేం అందుకున్న నామినేషన్ మోసపూరితంగా భావిస్తున్నాం అని నోబెల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఓల్వా జోల్‌స్టడ్ మీడియాకు వెల్లడించారు. ఇతర వివరాలు పోలీసుల విచారణలో తేలుతాయని ప్రకటించారు.
ప్రతి సంవత్సరం నోబెల్ బహుమతికి సంబంధించిన నామినేషన్లు జనవరి 31 లోగా ముగుస్తాయి. వీటిని పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వం, నోబెల్ గ్రహీతలు, విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రతిపాదించవచ్చు. నామినేట్ అయిన వారి పేర్లను 50 సంవత్సరాల వరకు రహస్యంగా ఉంచుతారు. అయినప్పటికి నామినేట్ అయినవారు వారు బయటకు చెప్పుకోవడానికి అనుమతిస్తారు. గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ట్రంప్ పేరు నామినేషన్లలో ఉందని ఆసంస్థ తెలిపింది. పేరు బయటకు చెప్పడం ఇష్టపడని వ్యక్తి ద్వారా ట్రంప్ నామినేట్ అయ్యాడు. 2018 శాంతి బహుమతి కోసం 329 నామినేషన్లు వచ్చాయని నోబెల్ సంస్థ వెల్లడించింది. దీనికి సంబంధించి అవార్డు గెలుచుకున్న వారి పేర్లను అక్టోబర్ మొదటి వారంలో వెల్లడిస్తారు.

సచిన్‌ను వెనక్కి నెట్టిన మయాంక్

ముంబయి:
విజయ్ హజారె ట్రోఫీలో విజేతగా నిలిచిన కర్ణాటక జట్టులో సభ్యుడు మయాంక్ అగర్వాల్. ఈ సీజన్‌లో 2141 పరుగులు చేసిన మయాంక్.. విజయ్ హజారె టోర్నీలోనే 723 పరుగులు సాధించడం విశేషం. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగానూ మయాంక్ చరిత్ర సృష్టించాడు. అంతేకాదంటోయ్ తాజాగా ఈ యువ క్రికెటర్.. సచిన్ రికార్డును అధిగమించినట్లు తెలిసింది.



లిస్ట్-ఏ క్రికెట్లో ఒక టోర్నమెంట్లో అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇప్పటి వరకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఇప్పుడు సచిన్ స్థానాన్ని మయాంక్ అగర్వాల్ కైవసం చేసుకున్నాడు. 2003 ప్రపంచకప్ టోర్నీలో సచిన్ 673 పరుగులు సాధించాడు. ఇప్పుడు మయాంక్ విజయ్ హజారె ట్రోఫీలో 723 పరుగులతో మయాంక్.. సచిన్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.

కోర్టుకు హాజరైన కుష్బూ



పెరంబూరు:
నటి కుష్బూ బుధవారం మేటూర్ కోర్టుకు హాజరయ్యారు. 2005లో ఈమె స్త్రీల మానం గురించి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర కలకలానికి దారి తీశాయి. ఈ వ్యవహారంలో సేలంకు చెందిన పాట్టాలి మక్కల్ కట్చి తరఫు న్యాయవాది మురుగన్ మేటూర్ కోర్టులో కుష్బూపై పిటీషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా నటి కుష్బూ మేటూర్ కోర్టుకు హాజర వుతుండగా ఆమె కారుపై కొందరు కోడిగుడ్లు, టమాటలు విసిరారు. ఈ చర్యలను ఖండిస్తూ మేటూర్ తహసీల్దారు ఫిరోజ్ ఖాన్ పాట్టాలిమక్కల్ కట్చికి చెందిన 41మందిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఉత్తర్వుల మేరకు కుష్బు కోర్టులో హాజరయ్యారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది జగన్నాథన్ కోర్టుకు హాజరై వాదన వినిపించారు. నటి కుష్బూను మెజిస్ట్రేట్ కొన్ని ప్రశ్నలు వేసి ఆమె సమాధానాలను పరిగణలోకి తీసుకుని కేసును మార్చి నెల 6వ తేదీకి వాయిదా వేశారు.

ట్రంప్ టీం నుంచి మరొకరు ఔట్



వాషింగ్టన్:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ హోప్ హిక్స్ తన పదవికి రాజీనామా చేశారు. అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయం నుంచి ట్రంప్ వెంట ఉన్న హోప్ ఉన్నట్టుండి రాజీనామా సమర్పించడం వైట్‌హౌస్ లో చాలా మందికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. హోప్ సుదీర్ఘ కాలంగా ట్రంప్‌కు సలహాదారుగా ఉంటున్నారు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో రష్యా జోక్యంపై హౌస్ ప్యానెల్ దాదాపు తొమ్మిది గంటల పాటు విచారించిన మరుసటి రోజే హోప్ రాజీనామా చేయడం గమనార్హం. గత మూడేళ్లలో హోప్ చాలా అద్భుతంగా పనిచేశారని ఆమెను ప్రశంసిస్తూ ట్రంప్ ఓ ప్రకటన విడుదల చేశారు. తాను ఆమెను ఎంతగానో మిస్సవుతానని పేర్కొన్నారు. అధ్యక్ష కార్యాలయమైన ఓవల్ ఆఫీస్‌కు సంబంధించి వెస్ట్ వింగ్‌లో ఆమె కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. హోప్ అప్పుడప్పుడు ట్రంప్‌కు అబద్ధాలు చెప్పిందని హౌస్ ఇంటలిజెన్స్ ప్యానెల్ వెల్లడించింది. అయితే రష్యా దర్యాప్తు విషయంలో తాను ఎలాంటి అబద్ధాలు చెప్పలేదని హోప్ తెలిపారు. రాబర్ట్ ముల్లర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక కౌన్సిల్ కూడా ఆమెను ప్రశ్నించింది. మాజీ మోడల్ అయిన హోప్ గతంలో ట్రంప్ కుమార్తె ఇవాంక కోసం పనిచేసేవారు. ట్రంప్ ఆమెను తన ప్రచార బృందంలోకి ఆహ్వానించేప్పటికి ఆమెకు ఎలాంటి రాజకీయ అనుభవం లేదు. ఇటీవల వైట్‌హౌస్ స్టాఫ్ సెక్రటరీగా పనిచేసిన రాబ్ పోర్టర్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాబ్ తమను శారీరకంగా మానసికంగా వేధించేవాడని అతని మాజీ భార్యలు ఆరోపణలు చేయడంతో ఆయన రాజీనామా చేశారు. అయితే ఈ రాబ్ పోర్టర్, హోప్ హిక్స్ డేటింగ్‌లో ఉన్నారని కూడా ఇటీవల వార్తలు వచ్చాయి. దీంతో హిక్స్ ఇటీవల మీడియాకు దూరంగా ఉంటున్నారు.


మహిళా క్రీడాకారిణులపై యాసిడ్ దాడి



లక్నో :
ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు (ఒక రెజ్లర్, ఇద్దరు బాక్సర్లు) మహిళా క్రీడాకారులపై యాసిడ్ దాడి చేసిన ఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఇద్దరు క్రీడాకారిణులు మీరట్‌లోని కైలాస్ ప్రకాష్ స్టేడియంలో శిక్షణకు వెళ్తున్న సమయంలో ఇద్దరు పురుషులు, ఒక మహిళ బైక్‌పై వచ్చి వారిని అడ్డగించి యాసిడ్‌తో దాడి చేశారని పోలీసులు తెలిపారు. ఇద్దరినీ అరెస్టు చేశామని పేర్కొన్నారు. వారిని చికిత్స మేరకు ఆసుపత్రికి తరలించారు. వారి చేతులు, వెనుకవైపు కాలిన గాయాలయ్యాయని వైద్యులు తెలిపారు. మహిళా క్రీడాకారులు తన కుటుంబంలో వ్యక్తిని చూసేందుకు జైలుకు వెళ్ళినప్పుడు, అక్కడకు తన అన్నను చూడటానికి వచ్చిన మరో మహిళతో వాగ్వాదం జరిగిందనీ, ఆ నేపథ్యంలో ఈ దాడి చేశారని తెలిపారు. మరో వ్యక్తి ఆచూకీ దొరకలేదు. దర్యాప్తు కొనసాగుతోంది.

భారత్‌లో వారానికో కోటీశ్వరుడు

ఢిల్లీ:
భారత్‌లో కొత్త కోటీశ్వరులు ఆవిర్భవిస్తున్నారని హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ పేర్కొంది. ఒక్క 2017లోనే 56 మంది బిలియనీర్లు తయారయ్యారని సర్వే పేర్కొంది. దీంతో భారత్ 170 మంది బిలియనీర్లతో అత్యధికంగా సంపన్నులున్న దేశాల గ్రూప్‌లో భారత్ కూడా చేరిందన్నారు. మొత్తం 819 మంది బిలియనీర్లతో చైనా అగ్రస్థానంలో ఉంది. ఇక అమెరికాలో 571 మంది బిలియనీర్లు ఉన్నారు.



భారత్‌లో ఎదురులేని ముఖేశ్..
భారత్‌లో హురున్ సంస్థ తయారు చేసిన టాప్-20 బిలియనీర్ల జాబితాలో రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ తొలిస్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో మూడో వంతు కొత్త ముఖాలే ఉన్నాయి. గనుల రద్దు భారత్‌లోని బిలియనీర్ల జాబితాను ప్రభావితం చేసిందని ఈ సంస్థ పేర్కొంది. దీంతోపాటు వాటాదారుల మధ్య విభేదాలతో వ్యాపారాలు విక్రయించడం వల్ల కొత్త వారు ఈ జాబితాలో స్థానం సాధించారని అన్నారు. చైనాలో 163 మంది మహిళా బిలియనీర్లు ఉండగా.. భారత్‌లో కేవలం 14 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో సావిత్రి జిందాల్ తొలిస్థానంలో ఉన్నారు. అత్యధికంగా బిలియనీర్లను తయారు చేస్తున్న దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది.

టోక్యో ఒలింపిక్స్ మస్కట్లు చూశారా?

టోక్యో:
ప్రపంచ క్రీడా సంరంభం 2020 టోక్యో ఒలింపిక్స్‌కు సంబంధించిన మస్కట్లను తాజాగా జపాన్ ఆవిష్కరించింది. సూపర్ హీరోలను స్ఫూర్తిగా తీసుకొని రెండింటిని ఎంపిక చేశారు. నీలం రంగులో ఉన్నది ఒలింపిక్స్ కోసం కాగా గులాబీ రంగులో ఉన్నది పారాలింపిక్స్ మస్కట్‌గా సెలక్ట్ చేశారు. ఇంకా వీటికి పేర్లను పెట్టలేదు. ఐతే వీటి ఎంపిక చేసే విధానంలో 16,769 పాఠశాలల విద్యార్థుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకు



న్నారు. ఎక్కువ మంది ఓటు వేసిన వాటికే నిర్వాహకులు ప్రాధాన్యం ఇచ్చారు. ఆతిథ్య దేశం సంస్కృతి ప్రతిబింబించేలా 1968 నుంచి మస్కట్లను ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్ 2020 జులై 24న ప్రారంభమై ఆగస్టు 9 వరకు జరుగుతాయి. పారాలింపిక్స్ ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 6 మధ్య నిర్వహించనున్నారు.

భారతీయ రైల్వేలో మహిళా టీటీఈలు

ఢిల్లీ:
భారతీయ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా టికెట్ ఎగ్జామినర్స్‌గా మొత్తం మహిళలే ఉండనున్నారు. మార్చి 8 నుంచి ఈ మహిళా టికెట్ ఎగ్జామినర్స్(టీటీఈ) విధు లు నిర్వర్తించనున్నట్లు రైల్వే శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ముంబయి-అహ్మదాబాద్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో మార్చి 8 నుంచి 30 మంది టీటీఈలు విధుల్లో పాల్గొంటారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుంచే మహిళా టీటీఈలు విధుల్లో పాల్గొంటారు. రెండు వైపులా ప్రయాణంలోను ఈ 30 మంది సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తారని రైల్వే అధికారులు తెలిపారు. ప్రస్తుతం ముంబయి-అహ్మదాబాద్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో ఆరుగురు టీటీఈలు ఉండగా.. అందులో ఇద్దరు మహిళా టీటీ ఈలు ఉన్నారు. 6.20గంటల పాటు వాళ్లు విధుల్లో ఉంటారు.



మొత్తం మహిళా సిబ్బందితో నడు స్తున్న తొలి నాన్ సబర్బన్ రైల్వే స్టేషన్‌గా రాజస్థాన్‌లోని జయపుర గాంధీ నగర్ రైల్వే స్టేషన్ నిలిచిన విషయం తెలిసిందే. ఇక మొత్తం మహిళా సిబ్బందితో నడుస్తున్న తొలి సబర్బన్ రైల్వే స్టేషన్‌గా ముంబయిలోని మతుంగా స్టేషన్ నిలిచి లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చోటు సంపాదించింది.

ప్రముఖ రచయిత నాయని కృష్ణమూర్తి మృతి

బెంగళూరు:
ప్రముఖ రచయిత నాయని కృష్ణమూర్తి గురువారం ఉదయం కన్నుమూశారు. ఆయన వయసు 67 సంవత్సరాలు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు బెంగళూరులోని ప్రైవేటు ఆసుపత్రికి



తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలు చిత్తూరు జిల్లా చౌడేపల్లిలో రేపు జరుగుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు. కాగా, పలు నవలలు, కథలు, ఆధ్యాత్మిక గ్రంథాలను రచించిన ఆయన, మాబడి, పాఠశాల తదితర విద్యా సంబంధ మ్యాగజైన్లను నిర్వహించారు. ఆయన మృతిపై విద్యావేత్తలు, రచయితలు, రాజకీయ నాయకులు సంతాపం వెలిబుచ్చారు.

ఒకే రోజు రూ.460 తగ్గిన పసిడి

ఢిల్లీ:
అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గుతుండటంతో బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ.460 తగ్గి రూ.31,390కి చేరింది. దీంతో నాలుగు రోజుల నుంచి పెరుగుతున్న బంగారం ధరకు కళ్లెం పడినట్లైంది. అంతర్జాతీయ పరిణామాలతోపాటు స్థానికంగా నగల వ్యాపారుల నుంచి బంగారానికి డిమాండ్ తగ్గిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. వెండి కూడా కేజీకి రూ.250 పడిపోయి రూ.39,300కి చేరింది. పారిశ్రామిక యూనిట్లు, నాణేల తయారీదారుల నుంచి గిరాకీ తగ్గడమే ఇందుకు కారణమని విశ్లేషకులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు తగ్గడం



కూడా ఇక్కడి మార్కెట్లపై ప్రభావం చూపించిందని ట్రేడర్లు చెప్పారు. సింగపూర్‌లో ఔన్సు బంగారం ధర 0.07 శాతం పడిపోయి 1316.80 యూఎస్ డాలర్లకు చేరింది. వెండి కూడా ఔన్సుకు 0.37 శాతం తగ్గి 16.32 యూఎస్ డాలర్లకు చేరింది. మన దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛమైన బంగారం ధర రూ.460 తగ్గి రూ.31,390లు కాగా, 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం రూ.31,240కి చేరింది. ఇదిలా ఉండగా, గత నాలుగు సెషన్లలో బంగారం ధర రూ.500 పెరిగిన విషయం తెలిసిందే.

2 నుంచి సినిమా థియేటర్లు బంద్..!

హైదరాబాద్ :
మార్చి 2 నుంచి థియేటర్లలో సినిమాల ప్రదర్శన నిలిపివేతకు దక్షిణ చిత్ర పరిశ్రమ జేఏసీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ డిజిటల్ కమిటీ ఛైర్మన్ దామోదర్ ప్రసాద్,



సెక్రటరీ ముత్యాల రామదాసు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. సమావేశంలో ముత్యాల రామదాసు మాట్లాడుతూ మార్చి 2 నుంచి థియేటర్లలో సినిమా ప్రదర్శనను నిలిపేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల నుంచి డిజిటల్ ధరలు భయంకరంగా పెంచేశారని, ఈ నేపథ్యంలో జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. కమిటీ ఛైర్మన్‌గా డి.సురేష్ బాబు, కన్వీనర్‌గా పి. కిరణ్ బాధ్యతలు తీసుకున్నటుల చెప్పారు. కమిటీ ఏర్పాటు కంటే ముందు ఆరేండ్ల నుంచి సురేష్ బాబు, సి.కల్యాణ్, ఎన్.వి ప్రసాద్ కలిసి పోరాటం చేసినా డిజిటల్ యాజమాన్యాలు దిగిరాలేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు. జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులో డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల యాజమాన్యాలతో పలు అంశాలపై చర్చలు జరిపితే.. అవి విఫలమయ్యాయన్నారు. ఇవాళ ఉదయమే తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా... ఆయన కూడా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ప్రభుత్వం తరఫున ఎప్పుడూ సహకారం ఉంటుందని మంత్రి తలసాని భరోసా ఇచ్చారన్నారు. మా పోరాటానికి ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న అన్ని థియేటర్ల యాజమాన్యాలు పూర్తిగా మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, పంపిణీ దారులు అంతా ఒకే తాటిపైకి వచ్చి పోరాటం చేయడానికి సిద్ధమయ్యాం. థియేటర్లలో సినిమాల ప్రదర్శన నిలిపివేత ఎన్ని రోజులు కొనసాగుతుందో చెప్పలేమన్నారు. తమ పోరాటానికి ప్రేక్షకులు కూడా సహకరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

అంచనాలు మించి భారత ఆర్థిక వ్యవస్థ

వ్యవసాయ, నిర్మాణ, తయారీ రంగాల నుంచి ప్రోత్సాహం
చైనాను అధిగమిస్తూ దూసుకెళుతున్న భారత్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
భారత్ ఆర్థిక రంగం పురోగమన దిశగా పయనిస్తోంది. ఊహించని ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నా అభివృద్ధి పథంలో దూసుకెళుతూనే ఉంది. దేశం లోపల, బయట అభివృద్ధికి అడ్డంకులు ఎదురవుతున్నా, ఆర్థిక రంగం మాత్రం అభివృద్ధి బాటలోనే ముందుకెళుతూనే ఉంది. ఇప్పటి వరకు నమోదైన గణాంకాల ఆధారంగా భవిష్యత్తు మరింత ప్రోత్సాహకంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా కొనసాగితే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించడానికి ఎంతో సమయం పట్టదని అంచనా వేస్తున్నారు. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ వంటి వాటివల్ల ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుందనే సందేహాలు వ్యక్తమయినా, అన్నింటినీ అధిగమించి భారత ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తూనే ఉంది. వ్యవసాయ, తయారీ, నిర్మాణ రంగాల నుంచి వస్తున్న ప్రోత్సాహంతో ఆర్థిక రంగం పురోగమనానికి ప్రధానంగా కారణమని తెలుస్తోంది. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం (2017 అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు) లో 7.2 శాతం అభివృద్ధి నమోదు చేసింది. ఇది తొలి అంచనాను సవరించి, రెండో సారి వేసిన అంచనా కంటే అధికంగా ఉండడం విశేషం. కాగా ఈ మార్చి 31 తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో 6.6 శాతం వృద్ధి సాధించవచ్చని అంచనా వేస్తున్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో అత్యధికంగా 7.5 శాతం వృద్ధి రికార్డయ్యింది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు 6.6 శాతం ఉండవచ్చని అంచనా. ఇది గత ఆర్థిక సంవత్సరంలో 7.1 శాతం ఉంది. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ రూ.130.04 లక్షల కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. ఈ గణాంకాలను అనుసరించి భారత ఆర్థిక రంగం వేగంగా పురోగమిస్తోందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఇదే కొనసాగితే ఆర్థిక రంగంలో భారత్ చైనాను అధిగమిస్తుందని చెబుతున్నారు.

జీఎస్టీ నుంచి భారత్ కోలుకుంటోంది: మూడీస్

పెద్ద నోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) నుంచి దెబ్బ నుంచి భారత్ ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ వెల్లడించింది. కానీ 2018 ఏడాదిలో భారత్ జీడీపీ వృద్ధి రేటులో పెద్దగా మార్పులు ఉండబోవని 7.6శాతాన్ని మాత్రమే నమోదు చేసుకుంటుందని మూడీస్ పేర్కొంది. 2018, 19 సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా వృద్ధి ఏవిధంగా ఉంటుందనే దానిపై మూడీస్ ఓ నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారమే భారత్ ఆర్థిక వృద్ధి పురోగమనంలో ముందుకు కొనసాగుతోందని తెలిపింది. 2018-19 ఏడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న నిర్ణయాలే పెద్ద నోట్ల రద్దు ప్రతికూల ప్రభావం నుంచి భారత ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేస్తోందని మూడీస్ అభిప్రాయం వ్యక్తం చేసింది. 2016లో భారత్ తీసుకున్న పెద్ద నోట్ల రద్దు నిర్ణయం, గతేడాది తీసుకున్న వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) నిర్ణయాల కారణంగా భారత్ వృద్ధి మీద కొద్దిమేర ప్రతికూల ప్రభావం చూపాయి. వాటి నుంచి భారత ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం ప్రారంభించింది. కోలుకోవడంపై కొన్ని సంకేతాలు కనిపిస్తున్నాయి. గ్రామీణ, పట్టణాభివృద్ధి కోసం 2018 బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలే అందుకు కారణం' అని మూడీస్ వెల్లడించింది. వీటికి తోడు బ్యాంకుల రీకాపిటలైజేషన్ కోసం నిధులు సమకూర్చడం భారత్ ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు మరో అవకాశంగా కనిపిస్తోందని మూడీస్ తెలిపింది. కానీ భారత్ జీడీపీలో మాత్రం పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని వెల్లడించింది. ఈ ఏడాది వృద్ధి రేటు 7.6శాతం మాత్రమే ఉంటుందని.. అది 2019 ఏడాదిలో 7.5శాతంగా మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. గతేడాది మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ భారత్ రేటింగ్‌ను పెంచిన విషయం తెలిసిందే. 13ఏళ్ల తర్వాత భారత్‌కు బీఏఏ3 నుంచి బీఏఏ2 రేటింగ్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ప్రకటించింది. మూడీస్ రేటింగ్ ప్రభావం మోదీ ప్రభుత్వానికి మరింత ప్రోత్సాహకరంగా లభించినట్లైంది.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
శుక్రవారం 2-3-2018

శ్రీదేవి నిజాయితీ అప్పుడే తెలిసింది

ప్రతి ఒక్క సెలబ్రేటీ శ్రీదేవితో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటున్నారు. ఇకపోతే అప్పట్లో ఎన్నో బాలీవుడ్ సినిమాలకు కొరియోగ్రాఫర్ గా వర్క్ చేసిన సరోజ్ ఖాన్ రీసెంట్ గా శ్రీదేవి గురించి ఎవరు ఊహించని నిజాన్ని తెలిపింది. ఆమె అంత మంచి డ్యాన్సర్ కాదు అని ఆమె తెలియజేశారు. శ్రీదేవి సరోజ్ మంచి స్నేహితులని బాలీవుడ్ లో అందరికి తెలిసిన విషయమే. రీసెంట్ గా ఇచ్చిన ఇంటర్వ్యూలో సరోజ్ ఖాన్ మాట్లాడుతూ.. కర్మ సినిమాకు నేను కొరియోగ్రాఫర్ గా వర్క్ చేస్తున్నప్పుడు మొదటి సారి శ్రీదేవిని చూశాను. రామ్ సే తుజే సుభాష్ గై అనే పాటకు కొరియోగ్రఫీ చేస్తున్నప్పుడు శ్రీదేవి మొత్తం సౌత్ స్టైల్ లో మూమెంట్స్ ఇచ్చింది. రీ టెక్స్ చాలానే తీసుకున్నా కూడా శ్రీదేవి ఏ మాత్రం నో చెప్పకుండా కష్టపడింది. చివరగా నా దగ్గరకు వచ్చి సరోజ్ జీ నేను అంత మంచి డ్యాన్సర్ ని కాను ఒకసారి రిహార్సల్స్ ఇవ్వండి అని శ్రీదేవి చెప్పింది. దీంతో ఆమె నిజాయితీ ఏమిటో అర్థమైంది. అప్పటి నుంచి మేమిద్దరం చాలా క్లోజ్ అయ్యామని సరోజ్ తెలియజేశారు.

ఎస్ఎఫ్ఎస్‌లో రోటరీ క్లబ్ మొక్కలు నాటే కార్యక్రమం

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరంలోని ఎస్ఎఫ్ ఎస్ స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. రొటరాక్ట్ క్లబ్ ఆఫ్ గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు మొక్కలు నాటారు. రొటే రియన్లు వంశీ, ముత్తులు కార్యక్రమానికి అవసరమైన మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ, పరిరక్షణ, భూతాపం వంటి అంశాల పట్ల చిన్నారుల్లో అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో వాతావరణంలో ఆక్సిజన్ పరి మాణం క్షీణించకుండా చర్యలు తీసు కోవాలనే విషయం విద్యార్థులకు తెలియాలని మొక్కలు నాటించామని చెప్పారు.

ప్రజాసేవకే రామకృష్ణా మిషన్ అంకితం

❖ రాఘవేషనందాజీ మహారాజ్

విశాఖసిటీ, న్యూస్‌లీడర్ : విశాఖలో రామకృష్ణామిషన్ స్థాపించి 78సంవత్సరాలయిందని అప్పటినుంచి ఇప్పటివరకూ ప్రజాసేవకే అంకితమై వివిద కార్యక్రమాలు చేస్తున్నట్లు మిషన్ అధ్యక్షుడు శ్రీమాతాస్వామి రాఘవేష నందాజీ మహారాజ్ తెలిపారు. గురువారం మిషన్ ప్రాంగణంలో నిర్మించిన వివేక ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.40 లక్షల రూపాయిలతో నిర్మితమైన ఈప్రాం గణానికి పోర్టుట్రస్టు రూ.20లక్షలు, ఆంధ్రాబ్యాంకు రూ.2లక్షలు సిఎస్ఆర్ నిదులను విరాళంగా చ్చిరన్నారు. మరి కొంతమంది శ్రేయోభిలాషులు, స్నేహితులు ఇచ్చిన విరాళాలతో నిర్మాణం పూర్తిచేశామన్నారు. ఈప్రాంగణంలో యోగా, ద్యానం, సంస్కృతం, ఆన్‌లైన్ టీచింగ్, కంప్యూటర్ కోర్సులు, కనక్టింగ్ వంటి వివిదరకాల కోర్సులను అతితక్కువ ఫీజులతో నేర్పుతామన్నారు. ఈకార్యక్రమంలో ఫార్మాజెల్ సిఎండీ అనంతబార్చాదీకర్, ఆంధ్రాబ్యాంక్ సర్కిల్‌మేనేజర్ శ్యామల్ గోష్ రే, పోర్టు డిప్యూటీచైర్మన్ పి.యల్. హరనాధ్, ఆర్కేమిషన్ సెక్రటరీ స్వామిక్ ఆత్మావిదానందా తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా సహస్ర పూర్ణ చంద్రదర్శన మహోత్సవం



శ్రీ మహాకామేశ్వరి పీఠం ప్రతినిధులు మరియు శిష్య బృందం ఆధ్వర్యంలో మద్దిల పాలెం కళాభారతి ఆడిటోరియంలో శ్రీ మహా కామేశ్వరి పీఠం వ్యవస్థాపకులు మహర్షి యద్దనపూడి అయ్యన్న పంతులు 84 వసం తాలు పూర్తి చేసుకున్న సందర్భంగా4 మహర్షి అయ్యన్న పంతులు వారి ధర్మపత్ని ధనలక్ష్మి లకు సహస్ర పూర&ణ చంద్రదర్శన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినాము. ఈ కార్య క్రమానికి సభాధ్యక్షులుగా ధర్మపురుష శ్రీ యాబ లూరి లోకనాధ శర్మ, గౌరవ అతిథిగా మాడు గుల నాగఫణిశర్మ, విశిష్ఠ అతిథులుగా శ్రీమాన్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి, వేదుల సుబ్ర హ్మణ్య శాస్త్రి ఆత్మీయ అతిథులుగా డా॥ యార్లగ్డ లక్ష్మీప్రసాద్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పి.జి.వి.ఆర్ నాయుడు గణబాబు, సెఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ప్రముఖ వ్యాపారవేత్త ఎం.నవీన్ కుమార్, ప్రముఖ వైద్యులు వెంపటి రాంన ర్సింహంలు పాల్గొని మహర్షి అయ్యన్న పంతులు గత 60 సంవత్సరాలకు పైగా మహా కామేశ్వరి పీఠం ద్వారా చేస్తున్న లోక కళ్యాణ క్రతువులను, దేవీ నవరాత్రులను పౌర్ణమి స్వాతి నక్షత్ర పూజలను ఆధ్యాత్మిక సేవా కార్య క్రమాలను ప్రశంసించి, వారు చేస్తున్న ఆధ్యా త్మిక ఉత్సవాలను శ్లాఘించి వారి సేవలను కొనియాడారు. తదుపరి అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.

ఆకట్టుకున్న అన్నమయ్య సంకీర్తన స్వరమాలిక :-

హైదరాబాద్ వాస్తవ్యులు డా॥ ఎం.ఎస్. రావు సారథ్యంలో నిర్వహించిన పలు సాంస్కృతి కాంశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సినీ నేపథ్య గాయకులు ఎ ం.ఎల&.గాయత్రి, ఎం.ఎల్. శ్రుతి, కె.సాకేత్, సాయిచరణ్, హర్షిణి, మాధవ్, శైలజ, ప్రమిద, వివేక్‌లు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు, భక్తి గీతాలు భక్తజనుల హృదయాలను రంజింపజేయగా స్వాతి, శృతిలు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు కనువిందు చేశాయి. సభా కార్య క్రమానికి వ్యాఖ్యాతగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ చేసిన వ్యాఖ్యానం విచ్చేసిన వారిని ఆకట్టు కోవడమే కాకుండా భక్తిని పంచింది. ఈ కార్యక్రమంలో పీఠం ఉత్తర పీఠా దిపతి మహామహ శక్తి దేవి, పీఠం కార్యదర్శి పి.విజయ, పీఠం ప్రతినిధులు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, తారానందం జె.ఎస్. ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.

ప్రజా సంకల్ప పాదయాత్రకు

దీపారాధనల 'వంద'నం!

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప పాదయాత్ర 100వ రోజు చేరుకున్న సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో యువత, మహిళలు సంయుక్తంగా పూజలు చేసి దీపారాధన చేసారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని ప్రసాద్ గార్డెన్స్ చిన్న దుర్గాలమ్మ గుడి వద్ద వంద రోజులు పాదయాత్ర, జై జగన్ పేరుతో చూడ ముచ్చటగా దీపాలంకరణ చేసారు. అనంతరం కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వై.ఎస్.జగన్ పాదయాత్ర చేపట్టారని, ఇప్పటికే పాదయత్రకి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరి నుండి అనూహ్య స్పందన వస్తుందని అన్నారు. 2004లో ఏ విధంగా సుదీర్ఘ పాద యాత్ర ద్వారా దివంగతనేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రజా ప్రభంజనము సృష్టించారో అదే విధంగా 2019లో కూడా జగన్ మోహన్ రెడ్డి కూడా ప్రభంజనం సృష్టించి చరిత్ర తిరగరాయబోతున్నారని స్పష్టం చేసారు. ఈ కార్య క్రమంలో చెట్టిబోయిన విజయ్, బండి దేముడు, బాదం పూడి వాసు, రెడీనం మహేష్, సీతారెడ్డి, నగేష్, శ్రీను రెడ్డి, బోట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





పౌర రక్షణ దళం

సాహస విన్యాసాలు అదుర్స్

214వ బ్యాచ్‌లో 74 మందికి శిక్షణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్వచ్ఛందంగా వచ్చి ప్రభుత్వ కార్యకలాపాలలో తప్పనిసరిగా పాల్గొనాలని ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమా మహేశ్వరరావు వాలంటీర్లకు సూచించినారు. గురుధార్ జంక్షన్ శాంతిపురంలోని పౌర రక్షణ కార్యాలయంలో గురువారం ఉదయం 214వ బ్యాచ్ పౌర శిక్షణ వాలంటిర్‌లు ముగింపు పేరేడ్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ముందుగా గౌరవ వందనం స్వీకరించారు. పౌర రక్షణ సంస్థ శిక్షణలో అర్హత పొందిన 74 మంది వాలంటీర్లు ప్రదర్శించిన సాహసోపేతమైన విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అగ్ని ప్రమాదంలో మంటలు ఆర్పడం, ఎత్తైన భవనాల నుండి ప్రజలను రక్షించడం, ప్రాథమిక చికిత్స చేయడం, వార్డెన్ సర్వీసులను చక్కగా ప్రదర్శించారు. ముఖ్యంగా అగ్నికీలలను అదుపు చేయడం, ఆర్పివేయడం, బహుళ అంతస్తుల నుండి పౌరులను రక్షించడం, శిథిలాలలో చిక్కుకున్న వారిని వెలికితీయడం తదితర సాహస విన్యాసాలను ప్రదర్శించారు. అలాగే పోలీస్ వైర్‌లెస్ సెట్లను ఉపయోగించి కమ్యూనికేషన్ చేయడం కూడా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ వి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ వాలంటరీలు ధైర్యం, నైపుణ్యం కలిగి ఉండాలని, అగ్నిప్రమాదాలు, భూకంపాలు, వరదలు తదితర విపత్తులు సంభవించినప్పుడు పౌర రక్షణ దళం సేవలు ద్వారా ప్రాణనష్టం నివారించవచ్చునని తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. జీవీఎంసీ (యూఎన్‌డీపీ ప్రాజెక్ట్), యూఎస్ఏఐడీ సహకారంతో ఉప పౌర రక్షణ అధికారి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జి.జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి.రామారావు, ఆచార్య ఎస్.బాలప్రసాద్, శ్రీనివాస రాజమణి (యూఎన్‌డీపీ) అగ్నిమాపక, వైద్య సిబ్బంది, పోలీసులు, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖ రూరల్

విశాఖపట్నం

శుక్రవారం 2-3-2018

నిరుద్యోగులకు ఆర్ఆర్‌బి కోచింగ్ సెంటర్

మాడుగుల, న్యూస్‌లీడర్: ఏపి జన్మభూమి సమన్వయకర్త పైలా పౌండేషన్ చైర్మన్ పైలా ప్రసాదరావు సహకారంతో నిరుద్యోగ యువతీయువకులకు వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొని విజయవంతం సాధించాలనే లక్ష్యంతో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. త్వరలో జరగనున్న ఆర్ఆర్‌బి పరీక్షలు లక్ష్యంగా మార్చి మొదటి వారంలో నియోజకవర్గ కేంద్రం మాడుగులలో కోచింగ్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ప్రసాదరావు తెలిపారు. ఆసక్తి గల వారు 9182061189 నెంబరుకు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

దళితల సంక్షేమం టీడీపీతో సాధ్యం

వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు



మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: దళితుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమౌతుందని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. గురువారం చంద్రన్న ముందడుగు దళిత తేజం కార్యక్రమాన్ని నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ముందుగా ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం కమ్యూనిటీ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట వేస్తుందన్నారు. టీడీపీ హయాంలో దళితలకు సరైన మౌలిక సదుపాయాలు లభిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెరుకురి సత్యనారాయణ, రుత్తల కృష్ణ, సన్యాసిపాత్రుడు తనయుడు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

మ్యూచివల్లీ ఎయిడెడ్ సొసైటీ నూతన భవనం ప్రారంభం

పరవాడ, న్యూస్‌లీడర్: మండలంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో నూతనంగా నిర్మించిన మ్యూచివల్లీ ఎయిడెడ్ సొసైటీ ఫర్ రిస్క్ మిటిగేషన్ సెంటర్‌ను గురువారం ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ప్రపంచంలోని అన్నింటి కంటే విలువైనది మానవ వనరులను అన్నారు. పరిశ్రమలన్ని కార్మికుడికి భద్రత, ఆరోగ్యంలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సొసైటీలో 72 పరిశ్రమలు భాగసాములు కావడం మంచి పరిణామమని అన్నారు. కార్మికులకు భద్రతపై శిక్షణ ఇచ్చేందుకు ఏపీఐఐసీతో మాట్లాడి స్థలంను ఇచ్చేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే 30 పడకల ఆస్పత్రి ప్రారంభిస్తామన్నారు. ఎమర్జన్సీ వెహికల్ ప్రారంభించారు. అన్ని పరిశ్రమల వారు ఈ సొసైటీ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, పరవాడ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, ఏసీపీ రామ్మోహన్‌రావు, పరిశ్రమల సంచారకులు బాల కిషోర్, ఫ్యాక్టరీ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, పరవాడ సీఐ స్వామినాయుడు, ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు పాల్గొన్నారు.



పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

సరుగుడు జలపాతం వద్ద సౌకర్యాలు మెరుగు



సరుగుడు జలపాతం సమీపంలో నిర్మించిన షెడ్లు

నాతవరం, న్యూస్‌లీడర్ :సరుగుడు కొండల్లో వెలసిన జలపాతం చూసేందుకు సందర్శకుల తాకిడి అధికం కావడంతో పర్యటన అధికారులు దృష్టిసారించారు. రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో ఇక్కడ రూ.15లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. జలపాతానికి సమీపంలో సందర్శకులు వంటలు చేసుకునేందుకు వీలుగా షెడ్లు నిర్మాణం పూర్తి చేశారు. మెట్లు, మరుగుదొడ్డి సౌకర్యం కల్పించారు. వాహనాలు నేరుగా పర్యాటక స్థలం వరకూ వెళ్లేందుకు రోడ్డు మార్గం అభివృద్ధి చేశారు. ఇక్కడ పాలిథిన్ తదితర వ్యర్ధ పదార్థాలు వేయకుండా కమిటీని ఏర్పాటు చేశారు.

2న సీపీఐ, సీపీఎం నిరాహారదీక్ష జయప్రదం చేయండి

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ప్రత్యేక హెూదా, రైల్వేజోన్ సాధనకై వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న నిరాహారదీక్షలను జయప్రదం చేయాలని సీపీఐ , సీపీఎం నాయకులు వైఎన్ భద్రం, ఎ.బాలకృష్ణలు కోరారు. స్థానిక గోవిందరావు భవనంలో వామపక్ష పార్టీల సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వేజోన్, వెనుకబడ్డ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక సాధనకై కేంద్ర వామపక్షపార్టీల పిలుపులో భాగంగా స్థానిక నెహ్రూచౌక్ జంక్షన్‌లో శుక్రవారం జరిగే రిలే నిరాహారదీక్షలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం తదితర వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా ఇస్తామని బీజేపి, టీడీపీలు రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి విభజన హామీలను అమలు జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు. విలేకరుల సమావేశంలో సీఐటీయు డివిజన్ కార్యదర్శి మళ్ల సత్యనారాయణ, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి కోసలక్ష్మణ, రైతుసంఘం నాయకులు కర్రి సూర్యనారాయణ, కర్రి అప్పారావు, కోరుబిల్లి శంకరరావు, బుద్ద శ్రీనివాసరావు, పెంటకోట జగన్నాథం, సిద్దా గోవిందరావు, కొణతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అడవిరాజుబాబు విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠ చేసిన నర్సీపట్నం వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

గొలుగొండ, న్యూస్‌లీడర్: గురువారం మండలంలో కొత్త ఎల్లవరం గ్రామంలో అడవి రాజులబాబు విగ్రహాన్ని నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు(జమీలు) ప్రతిష్ఠించారు. మండలంలో కొత్త ఎల్లవరం గ్రామంలో కసిమి గ్రామానికి వెళ్లే రహదారిలో కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన కొల్లు రాంబాబు, కొల్లు రామకృష్ణ, సన్నిబాబుతో పాటు గ్రామస్థులు సహకారంతో అడవిరాజుబాబు గుడి నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు సన్యాసిపాత్రుడు దీన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల పౌష్టికాహారానికి కూరగాయల పెంపకం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో 40 అంగన్వాడీ సెంటర్లకు ఐదు సెంట్ల స్థలం చొప్పున ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని తహసీల్దార్ లోకవరపు రామారావు గురువారం ఉదయం తెలిపారు. అంగన్వాడీ సెంటర్లకు 40 సెంటర్లకు గాను 36 సెంటర్లకు స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని, మిగతా ఆరు సెంటర్లకు స్థలాన్ని గుర్తించేందుకు సిబ్బందితో విచారణ చేయిస్తున్నామన్నారు. 28 పంచాయతీలలో అంగన్వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించే విధంగా కూరగాయల పెంపకానికి 20 సెంట్ల నుండి ఎకరా భూమి ఇచ్చేందుకు స్థలాలను ఏర్పాటు చేసి ఐసిడిఎస్ పిఒకు అందించామని తెలిపారు. అంగన్వాడీ సెంటర్ల సిబ్బంది కూరగాయలు పెంచే విధంగా కృషి చేయాలని తహసీల్దార్ రామారావు కోరారు.



తహసీల్దార్

బాలయోగి గురుకుల పాఠశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కశింకోట, న్యూస్‌లీడర్: తాళ్లపాలెంలో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో 4వ తరగతి చదివి 5వ తరగతి లోకి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ మాణిక్యం తెలిపారు. 2017-18 సంవత్సరానికిగాను 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, రిజర్వేషన్ ప్రకారం 70శాతం, ఎస్టీలకు 5, బీసీలకు 4, ఓసీలకు 1 సీట్లు ఉంటాయన్నారు. అభ్యర్థులు ఏపీజీపీసీఈటీ, ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. లేదా దగ్గరలోగల గురుకుల పాఠశాలకు వెళ్లి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, పాఠశాలలో చదివే వివరాలను తెలియజేస్తే అభ్యర్థులకు అక్కడికక్కడే హాలు టిక్కెట్లు అందజేస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలోగానీ, గుర్తింపుపొందిన పాఠశాలలోగానీ చదివి ఉండాలన్నారు. ఎస్సీ, బీసీ, ఓసీ, బీసీ సి 2007-09లో పుట్టిన వారై ఉండాలన్నారు. తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి లక్ష రూపాయలు మించి ఉండరాదని, 4, 3 తరగతులు ఉన్నవారు 2016-17, 2017-18 చదువుతున్నవారే ఈ పరీక్షలకు 50శాతం మార్కులు ఉంటుందన్నారు. పరీక్షలు ఏప్రిల్ 8వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు తిరిగి 11 నుంచి ఒంటిగంటవరకు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూ మీడియంలలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను మార్చి 23 తేదీలోగా చేసుకోవాలని మాణిక్యాలరావు తెలిపారు.

కన్నవారి రుణం తీర్చుకోలేక తనువు చాలించాలనుకున్న బ్యాంకు మేనేజరు



రవికుమార్

కే.డి.పేట, న్యూస్‌లీడర్: తల్లిదండ్రుల కాయాకష్టంతో చదివి ఉన్నతస్థాయికి వచ్చినప్పటికీ, కన్నవారి రుణం తీర్చుకునే అవకాశం లేక, అనారోగ్యంతో అల్లాడుతున్న వారిని దగ్గరుండి చూసుకోలేని పరిస్థితుల కారణంగానే బ్యాంకు మేనేజర్ తనువు చాలించేందుకు పూనుకున్నట్లుగా వెల్లడైంది. విశాఖజిల్లా గోపాలపట్నం గ్రామానికి చెందిన వి. రవికుమార్ కృష్ణాదేవిపేట ఇండియన్ బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తూ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. రవికుమార్ సాధారణ కుటుంబం నుండి వచ్చి తల్లిదండ్రుల కష్టంతో చదివి బ్యాంకు మేనేజరు స్థాయికి ఎదిగారు. తొలుత తమిళనాడు రాష్ట్రానికి చెందిన వెల్లూరు బ్రాంచిలో పనిచేస్తూ ఎనిమిది నెలలు క్రితం ఇక్కడికి బదిలీ అయ్యారు. అయితే తల్లిదండ్రులకు ఏకైక సంతానమైన రవికుమార్ తల్లిదండ్రులకు దూరంగా వుంటూ ఒకింత మానసిక వేదనకు గురయ్యేవారు. అయితే ఇటీవల తన తండ్రికి కిడ్నీ సంబంధిత వ్యాధితో మంచాన పడడంతో ఈయన వేదన మరింత పెరిగి తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకోలేక పోవడంతో అటు ఉద్యోగానికి న్యాయం చేయలేక తల్లిదండ్రులను చూసుకోలేక పోతున్నానే బాధతోనే ఈ అఘాయిత్యాని ఒడిగట్టినట్లు తెలుస్తుంది.

ఇదిలావుండగా బ్యాంకు మేనేజరుగా ఇక్కడ పనిచేసిన కొద్ది నెలల్లోనే ఈ ప్రాంతీయ మన్ననలు పొందారు. ఖాతాదారులతో కలిసిమెలిసి వుంటూ ఆప్యాయతగా పలకరిస్తూ వచ్చినవారి పనిని సకాలంలో పూర్తిచేసి పంపిచడంలో ఈయనకు ఈయనే సాటిగా పేరొందారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రస్తుతం చికిత్స పొందుతున్న మేనేజరు రవికుమార్ వేగంగా కోలుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుకుంటున్నారు.

జె.నాయుడుపాలెం రహదారికి మహర్ధశ

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలోని జె.నాయుడిపాలెం రహదారికి ఎట్టకేలకు మహర్దశ పట్టింది. సుమారు రూ.2.49 కోట్లతో ఈ రహదారి ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. దీని వల్ల నర్సీపట్నం చోడవరం నియోజకవర్గాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు అవస్థలు తొలగనున్నాయి. మాకవరపాలెం మండలం తూటిపాల నుంచి రోలుగుంట మండలం జె.నాయుడుపాలెం మీదుగా రావికమతం మండలం కొత్తకోట వరకు ఉన్న తారురోడ్డు అధ్వాన్నంగా తయారైంది. ఈ రహదారి పరిస్థితిని ఎమ్మెల్యే రాజు మంత్రి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చొరవతో ఏపిడిఆర్పీ నుంచి రూ.2.49 కోట్లు కేటాయించారని పంచాయతీరాజ్(ప్రాజెక్టు) డిఈఈ గోపినాథ్ తెలిపారు. ఇందులో నాయుడుపాలెం తూటిపాల వరకు వంతెనతో పాటు నూతనంగా తారురోడ్డు ఏర్పాటు చేయడం, అలాగే జె.నాయుడుపాలెం నుంచి కొత్తకోట వరకు తారురోడ్డుకి మరమ్మత్తు పనులు ఉంటాయని డిఇఇ తెలిపారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుపుతున్నారు. ఈ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

బాధ్యతగా పని చేస్తే మంచి గుర్తింపు

ఎంపిపి సన్యాసిదేముడు



ఎస్సై అశోక్‌కుమార్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

నాతవరం, న్యూస్‌లీడర్ : ఏ అధికారి అయినా బాధ్యతగా పని చేస్తే మంచి గుర్తింపు సాధ్యమౌతుందని నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. ఇక్కడ రెండేళ్లుగా ఎస్సైగా పని చేసిన అశోక్‌కుమార్ నర్సీపట్నం బదిలీ అయింది. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపిపి మాట్లాడుతూ ఎస్సై అశోక్‌కుమార్ బాధ్యతగా తన వృత్తిని న్యాయ చేశారన్నారు. విధి నిర్వహణలో అశోక్ కుమార్ ఎంతో శౌక్యంగా వ్యవహరించారన్నారు. ఆయన మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, నాతవరం నూతన ఎస్సై సత్యనారాయణ, గొలుగొండ ఎస్సై ఉమా మహేశ్వరరావు, నర్సీపట్నం రూరల్ ఎస్సై టి.శ్రీను, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


లక్ష్మీదేవి సరస్వతీ దేవి విగ్రహాల ప్రతిష్ఠ



విగ్రహాలు ప్రతిష్ఠించిన దృశ్యం

మాడుగుల, న్యూస్‌లీడర్: ఎం.కోడూరు గ్రామంలో గురువారం ఉదయం శ్రీసంపద్ వినాయక ఆలయంలో గొల్లవిల్లి సత్యారావు, రాజేశ్వరి దంపతులు లక్ష్మీదేవి విగ్రహాన్ని, గుమ్మిడి నాగేశ్వరరావు, లక్ష్మీ దంపతులు సరస్వతీదేవి విగ్రహాలను వేదపండితులు పెద్దింటి రాంబాబు, చక్రవర్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపకులు గొల్లవిల్లి శ్రీరామూర్కిర్తి మాట్లాడుతూ శ్రీసంపద్ వినాయక ఆలయ ఆరవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా శుక్రవారం ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ వార్షికోత్సవానికి చీడికాడ జెడ్పీటీసీ పి.సత్యవతి, పివిజి.కుమార్ హాజరవుతున్నారని చెప్పారు. అలాగే సంపత్ వినాయక విగ్రహానికి సరస్వతీ లక్ష్మిదేవి విగ్రహాలకు పట్టువస్త్రాలు సమర్పించారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి హరిభజన ఏర్పాటు చేశామని, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ ప్రెసిడెంట్ గొల్లవిల్లి వరహామూర్తి, రేషన్ డీలర్ చింతా మూర్తి, జిల్లి సూర్యప్రకాశరావు, పడాల వరహామూర్తి, రాపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

పాండవుల చెరువులో పడవల పందాలు ఏర్పాటు చేయాలి



చెరువు

మాడుగుల, న్యూస్‌లీడర్: గ్రామాల్లో తీర్థాలు జరిగే ప్రాంతాలలో ఎడ్లపందాలు, కోళ్ల పందాలు, గొర్రె పోతు పందాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. గత నెలలో ఎం.కోటపాడు ఆంజనేయస్వామి తీర్థంలో మొదటి సారిగా పందుల పందాలు ఏర్పాటు చేశారు. దీంతో పందాలు చూడటానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల నుండి వేలాది మంది వచ్చి పందాలను ఆశ్చర్యంగా తిలకించారు. అలాగే మాడుగుల మోదకొండమ్మ ఆలయం సమీపంలో పాండవుల చెరువులో నీరు పుష్కలంగా ఉంది కాబట్టి పడవల పందాలు ఏర్పాటు చేస్తే అద్భుతంగా ఉంటుందని ఆలయానికి వచ్చే భక్తులు కోరుతున్నారు. కోనాం రిజర్వాయర్ వద్ద, రైవాడ రిజర్వాయర్ వద్ద పడవలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి మోదకొండమ్మ తీర్థం జరిగే సమయంలో వాటిని ఇక్కడకు రప్పించి పడవల పందాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపాధి కూలీలకు ఊరట

వేసవిలో 20 నుంచి 30శాతం అదనపు భృతి

రావికమతం, న్యూస్‌లీడర్: ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వం వేసవిలో అదనపు భృతి మంజూరుకు నిర్ణయం తీసుకుంది. వలసలు నివారించి వేసవిలో కూలీలకు పనికి తగ్గ వేతనంతో పాటు అదనంగా డబ్బులు ఇవ్వాలని భావించింది. పెంచిన భత్యాన్ని ఫిబ్రవరి నెల నుంచే అమలు చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు వచ్చాయి. వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కూలీలు సంతోషంవ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఐదు నెలల పాటు ప్రస్తుత వేతనాలకు అదనంగా వేసవి భత్యాన్ని ఇవ్వాలని ఉపాధి హామీ కార్యాలయాలకు ఆదేశాలు వచ్చాయి. ఇప్పటి వరకు రోజు వారీ వేతనం కింద కూలీలకు గరిష్టంగా రూ.197 అందిస్తున్నారు. పని చేసిన కొలతలను బట్టి కూలీల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నారు. వేసవి కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల సంఖ్య తగ్గిపోతుందని భావించిన కేంద్రం ప్రతీ ఏటా వేసవి ఆరంభానికి ముందే కూలీలకు వేసవి భత్యం ప్రకటిస్తోంది. దీంతో ఉపాధి కూలీలకు అదనపు ప్రయోజనం చేకూరనుందని అధికారులు చెబుతున్నారు. కూలీలు పని చేసే పని ఆధారంగా సొమ్ము చెల్లించి వాటికి అదనంగా వేసవి భత్యం కూడా కలిపి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు. ఫిబ్రవరి నెలలో 20 శాతం, మార్చి నెలలో 25శాతం, ఏప్రిల్, మే నెలల్లో 30శాతం, జూన్ నెలలో 20 శాతం చొప్పున ఉపాధి కూలీలకు అదనంగా భృతి అందుకుంటారు. ఉదాహరణకు ఉపాధి కూలీ రూ.100 పని చేస్తే అదనపు భత్యం20శాతం అనుకుంటే రూ.120 బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.



ఉపాధికూలీలు

అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవాలు



పురవీదుల్లో ఊరేగిస్తున్న ఉత్సవమూర్తులు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: వడ్డాది వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవాలలో భాగంగా మూడవరోజైన బుధవారం రాత్రి శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వరస్వామికి తిరువీదోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పుర వీదుల్లో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. స్వామివారి రథాన్ని భక్తులే తీసుకెళ్లారు. తప్పెటగుళ్లు, చిన్నారుల కోలాటాల నడుమ శ్రీవారి ఊరేగింపు కనుల పండువగా జరిగింది. గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త దొండా కన్నబాబు, వైస్ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వ రరావు, సీడీసీ మాజీ చైర్మన్ దొండా రాంబాబు, డీసీసీబి మాజీ డైరెక్టర్ కోవెల జనార్ధనరావు, శిరిగిరిశెట్టి చినవెంకయ్యదొర తదితరులు పాల్గొన్నారు.


జాతీయ సైన్స్ దినోత్సవం

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది జెడ్పీ హైస్కూల్, స్థానిక పిఎంఎస్ మోడల్ స్కూల్లోను జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా విద్యార్దులు ఉపాధ్యాయుల సహకారంతో తమ సృజనాత్మక ఆలోచనలతో పలు సైన్స్ ప్రాజెక్టులను తయారు చేసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.రూమ్ హీటర్, సోలార్ ల్యాంప్, సెక్యూరిటీ హౌస్, ఎయిర్ కూలర్, వ్యాక్యూమ్ క్లీనర్, అధ:పీడనం మొదలైన అంశాలను అతితక్కువ ఖర్చుతో తయారు చేసి విద్యార్దులు తమ ప్రతిభను చాటారు.ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్ లో హెచ్ఎం బి. త్రినాధరావు ఆధ్వర్యంలోను పిఎంఎస్ స్కూల్లో కరస్పాండెంట్ పి.రమణ ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు.



వ్యర్ధాలతో తయారు చేసిన సెక్యూరిటీ హౌస్

కేవీకే రైతులకు 14కల్లా పరిహారం అందిస్తాం




రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఈనెల 14వతేదీలోపుగా కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రానికి భూములిచ్చిన రైతులకు పరిహారం అందిస్తామని, తదుపరి ఈనెల 17న నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే రాజు స్పష్టం చేశారు.బుధవారం ఆయన కేవీకే భూనిర్వాశితులతో చర్చించారు. కృషి విజ్ఞాన కేంద్రం రైతులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.రూ.1.58 కోట్లు భూ పరిహారం మంజూరైనట్లు తెలిపారు.పరిహారం వచ్చాకనే శంఖుస్థాపన చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ అదట్రావు సత్యనారాయణ,మాజీ సర్పంచ్ ఆది సూర్యప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

మూడురోజులుగా కనిపించని వృద్ధురాలు

పోలీసులకు ఫిర్యాదుచేసిన కుటుంబ సభ్యులు



సియాదుల లక్ష్మి

కశింకోట, న్యూస్‌లీడర్:మండల కేంద్రం కశింకోట కస్పావీధి, సతకంపట్టు ప్రాంతానికి చెందిన సియాదుల లక్ష్మి(68)భర్త అప్పారావు గత మూడురోజులుగా కనిపించడంలేదు. ఈ మేరకు లక్ష్మి కుటుంబ సభ్యులు గురువారం కశింకోట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. మూడురోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన లక్ష్మి ఇంత వరకూ తెలియరాలేదు. దీంతో బంధువుల ఇళ్లవద్దకూడా కుటుంబ సభ్యులు వాకబు చేశారు. ఎక్కడ ఉన్నట్లు ఆమె వివరాలు తెలియకపోవడంతో పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ మధుసూదనరావు పరిశీలిస్తున్నారు. లక్ష్మి ఆచూకి తెలిసినవారు 9440796088, 9866918115 ఫోన్‌నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సం



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని మూలపేట గ్రామంలోగల శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు, అభిషేకములు నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం భక్తులకు నిర్వాహకులు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్టులు

మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలోని నాగులాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతునన విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శనం నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు భాస్కరరావు, సహీన, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు